VISALAANDHRA Phone 6376, మానేజర్ల ఫోన్ 6039

ఉదయం

విశాలాంధ్ర

Regd No. H. 203

సంపుటి 16, సంచిక 183] విజయవాడ 26—9—1966 సోమవారం [6 పేజీలు 10 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

భారత భూభాగంలో పాక్ యాత్రికులు

హోషియార్‌పూర్, సెప్టెంబరు 25

పాక్ జాతీయ జాతీయసభ్యుడు సర్దార్ అబ్దుల్ హమీద్ నాయకత్వాన 94 మంది పాక్ యాత్రికులు యీరోజు భారత భూభాగంలోని హజరత్ మొహమ్మద్ చిస్తీ దర్గాను సందర్శించి ప్రార్థనలు జరిపి, కానుకలు సమర్పించారు

భారత పౌరులు వారికి స్వాగత మిచ్చారు.

వియత్నాంకు రష్యా - యుగోస్లావియాల ఇతోధిక సహాయం

బ్రెజ్నేవ్-టిటోల సంయుక్తప్రకటన

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 24

అమెరికా దురాక్రమణను త్రిప్పి కొట్టేందుకు, వియత్నాం వీర ప్రజానీకానికి అవసరమైన సహాయాన్ని సోవియట్, యుగోస్లావియా దేశాలు ఇతోధికంగా అందజేయగలవనే అంశాన్ని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నేవ్, యుగోస్లావియా అధ్యక్షులు మార్షల్ టిటో నేడిక్కడ తమ సంయుక్త ప్రకటనలో స్పష్టం చేశారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు బ్రెజ్నేవ్, యుగోస్లావియాలో మూడురోజుల పర్యటించిన అనంతరం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో పై విషయాన్ని స్పష్టం చేశారు.

వియత్నాంపై అమెరికా జరుపుతున్న దురాక్రమణను ఉభయులూ తమ సంయుక్త ప్రకటనలో నిశితంగా ఖండించారు.

వియత్నాం సజల న్యాయమైన, వీరోచితమయిన పోరాటానికి అవసరమయిన సహాయాన్ని ఉభయ దేశాలు ఇతోధికంగా అందజేయగలవని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

శాంతి శక్తులను బలపరచగలమని, సోషలిస్టు శక్తులను సంఘటిత పరచేందుకు తీవ్రకృషి చేయగలమని, సామ్రాజ్యవాదానికి వలసరత్వానికి వ్యతిరేకంగా ప్రజానీకం సాగించే పోరాటాలను బలపరిచి, అన్ని రకాల సహాయ మందజేయగలమని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సోవియట్ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నేవ్ రేపు ఇక్కడనుండి బయలుదేరి హంగరీ రాజధానియైన బుడాపెస్టుకు వెళ్తారు.

బొకారో నిర్మాణానికి ఏర్పాట్లన్నీ పూర్తి

(ఐ. పి. ఏ. విలేకరి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24

బొకారో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమయిన ఏర్పాట్లన్నీ దాదాపు పూర్తిఅవుతున్నాయి. నిర్మాణ వ్యయాన్ని సాధ్యమయినంత తగ్గించటానికి మాస్కో - ఢిల్లీలమధ్య అంగీకారం కుదిరింది. ఈ పథకానికి అవసరమయిన సప్లయిలు, ఇంజనీరింగ్ వ్యవహారాలలో కూడా అన్ని ఏర్పాట్లు పూర్తవుతున్నాయి

ఉక్కు పరిశ్రమను వ్యవహారాలలో భారత ప్రభుత్వ సలహాదార్లుగా వుంటున్న దస్తూర్ కంపెనీకి చెందిన కొంతమంది యింజనీర్లు తుది ఏర్పాట్లకోసం త్వరలో మాస్కో వెళ్లుతున్నారు.

రు. 500 కోట్ల ఖర్చుతో ఫ్యాక్టరీ నిర్మాణానికి కావలసిన యింజనీరింగ్, డిజైనింగ్ పనుల్లో భారత్ వాటా రు. 80 కోట్ల వరకు వుంటుంది.

సోవియట్ నిపుణులు యిష్టపడితే, నిర్మాణ సమయంలో దస్తూర్ కంపెనీకి ఇంకా యెక్కువఖర్చులు అప్పగించటంజరుగుతుంది.

ఇంజనీరింగ్, డిజైనింగ్ పనుల్లో భారతనిపుణుల వాటా తక్కువే అయినా, యంత్రాలు, పరికరాల విషయంలో భారతీయ సంస్థల పాత్ర ఎక్కువగా వుంటుంది. ఈ ఫ్యాక్టరీకి అవసరమయిన యంత్రాలలో 120 కోట్లలోపు ఖరీదుచేసే యంత్రాలు మాత్రమే సోవియట్ యూనియన్‌నుంచి దిగుమతి అవుతాయి.

నిర్మాణ వ్యయాన్ని సాధ్యమయినంత తగ్గించడానికి సోవియట్ నిపుణులు అంగీకరించారు. ప్రస్తుతానికి 15 కోట్ల మేరకు తగ్గించటానికి అంగీకరించినా పని ప్రారంభమై, డిజైనింగ్, ఇంజనీరింగ్ పని మొదలు పెట్టినాక, వీలుబట్టి యింకా నిర్మాణ వ్యయాన్ని తగ్గిస్తామని సోవియట్ నిపుణులు హామీయిచ్చారు.

అనుకున్న ప్రకారం బొకారో నిర్మాణం సాగుతుందని ఉక్కు మంత్రిత్వశాఖ అధికారులు అన్నారు. నిర్మాణకాలంలో ఆలస్యం జరగకుండా వుండటానికి సోవియట్ నిపుణులు గత కొంది వారాలుగా ఇంజనీరింగ్, డిజైనింగ్ పనుల్లో అనేక కొత్తపద్ధతులు తీసుకున్నారు.

నిర్మాణస్థలాన్ని సమనుచేయటం, సివిల్ నిర్మాణాలు ప్రారంభించడానికి చర్యలు తీసుకున్నామని భారత ప్రభుత్వ అధికారులు అన్నారు.

గ్రాట్యుటీ - పింఛన్ ప్రావిడెంట్ ఫండు

ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికెట్ సిఫారసు

వాల్తేరు, సెప్టెంబరు 25

ఆంధ్ర విశ్వవిద్యాలయం క్రింద పనిచేసే ఉపాధ్యాయులకు, ఉద్యోగులకూ, గ్రాట్యుటీ, పింఛను, ప్రావిడెంటు ఫండు.యీ మూడు సౌకర్యాలు వర్తింపజేయాలని, నిన్న ఇక్కడ సమావేశమైన సిండికేట్, విశ్వవిద్యాలయం సెనేట్‌కు సిఫారసు చేయాలని నిర్ణయించింది.

రాష్ట్రప్రభుత్వం గనుక అవసరమైన నిధులు సమకూర్చితే విశ్వవిద్యాలయం ఉద్యోగులందరికీ ప్రభుత్వ స్కేళ్ళప్రకారం కనుగుణంగా ప్రభుత్వ సిబ్బందికూడా సిండికేట్ నిర్ణయించింది.

కలకత్తా ఓడ రేవులో పనిపూర్తిగా బంద్

యూనియన్ గుర్తింపు సమస్యపై కార్మిక సమ్మె ; 40 ఓడలలో ఎగుమతి, దిగుమతి స్తంభన

కలకత్తా, సెప్టెంబర్ 24

తమ న్యాయమైన కోర్కెలను అంగీకరించాలని డిమాండ్ చేస్తూ రాత్రి షిఫ్టులోని రేవు కార్మికులు సమ్మె ప్రారంభించడంతో, కలకత్తా రేవులో, ఎగుమతి దిగుమతులు స్తంభించిపోయాయి.

16 వేలమంది సభ్యత్వం గల రేవుకార్మిక సంస్థ ఆధ్వర్యాన యీసమ్మె జరుగుతున్నది. తమ యూనియన్‌ను గుర్తించాలనీ, తదితర కోర్కెలపై కార్మికులు సమ్మె ప్రారంభించారు. రేవులో 40 ఓడలకు సంబంధించి ఎగుమతి, దిగుమతి కార్యక్రమం స్తంభించిపోయింది.

ఘర్షణలో ముగ్గురికి దెబ్బలు

పోర్టువద్ద ఈరోజు మధ్యాహ్నం ఇరువర్గాల కార్మికుల మధ్య జరిగిన ఘర్షణలో ముగ్గురికి దెబ్బలు తగిలాయని పోలీసులు చెప్పారు.

రాళ్ళు రువ్వినందుకు ఒకవ్యక్తిని పోలీసులు అరెస్టుచేశారు.

రాత్రి నుంచి రేవులో పని పూర్తిగా స్తంభించి పోయిందని అధికార్లుప్రకటించారు.

సమ్మెకు కలకత్తా డాక్ వర్కర్స్ యూనియన్ నాయకత్వం వహిస్తున్నది. ఇది అఖిల భారత రేవు కార్మికసమాఖ్య అనుబంధసంస్థ.

సమ్మెకు నాయకత్వం వహిస్తున్న యూనియన్ ప్రతినిధులకు పోర్టుట్రస్టుప్రతినిధులకు మధ్య నిన్న జరిగిన సంప్రదింపులు ఫలప్రదం కాలేదని యూనియన్ ప్రకటించింది.

పార్లమెంటు బహిష్కరణ

సింహళ ప్రతిపక్షాలచే

కొలంబో, సెప్టెంబరు 25

ప్రభుత్వంపై తాము తెచ్చిన అవిశ్వాస తీర్మానాన్ని త్రోసివేసిన స్పీకర్ చర్యకు నిరసనగా ప్రతిపక్షాలన్నీ నేడు సింహళ ప్రతినిధుల సమావేశాన్ని బహిష్కరించాయి

ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగినట్లు ఆరోపించబడిన ఒక రహస్య తీర్మానాన్ని పురస్కరించుకొని పోలీసులు అరెస్టుచేసిన ఒక వ్యక్తి వారిదగ్గరకే నేరం జరిపించిన ఉందన్నాని పురస్కరించుకొని ప్రతిపక్షాలు ప్రభుత్వంపై ఈ అవిశ్వాస తీర్మానం తెచ్చాయి.

ఈ మొత్తం కేసు న్యాయస్థానం ముందున్న దృష్ట్యా సభలో దాని ప్రస్తావన తేవడానికి వీలేదని నామినేటెడ్ సభ్యుడొకరు అభ్యంతరం చెప్పారు.

నిన్నసభకు అధ్యక్షతవహించిన డిప్యూటీ స్పీకర్ యీ అభ్యంతరానికి సమ్మతించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడానికి వీల్లేదని రూలింగ్ యిచ్చారు.

ప్రభుత్వాన్ని బలప్రయోగంతో కూలద్రోసేందుకు ఫిబ్రవరిలో జరిగినట్లు చెప్పబడుతున్న కుట్రను పురస్కరించుకొని పోలీసు గూఢాచారిశాఖవారు ఎవరెవరి అనే ఒక వ్యక్తిని కస్టడీకి తీసుకొన్నారు అరెస్టు చేసిన మరుసటి రోజు ఫిబ్రవరి 16 వ తేదీన అతని శవం గూఢచారి శాఖ కార్యాలయం సమీపంలో కన్పించింది.

ఈవ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎందు పోలీసులు ప్రకటించారు. ఇందులో భిన్నమైన సాక్ష్యం లభించడంతో న్యాయస్థానం యీకేసుపై తిరిగి విచారణ ప్రారంభించింది.

ఎన్నికుళంలో భారీ వర్షం

ఎ. ఐ. సి. సి. సమావేశం స్థలమంతా జలమయం

శాస్త్రినగర్, సెప్టెంబరు 25

రెండు రోజులుగా సాగిన ఎ. ఐ. సి. సి. సమావేశంపూర్తిగావటంతోటే ఎన్నికుళంలో భారీవర్షం మొదలయి పట్టణంలో పల్లపు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి.

రోడ్లమీద నీళ్ళు బాగా నిలవటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

ఎ.ఐ.సి.సి. సమావేశం జరిగిన శాస్త్రినగర్ అంతా జలమయం అయ్యింది. ఏ.ఐ.సి.సి. సమావేశానికి ప్రక్కన యేర్పాటైన ప్రదర్శనను చూడటానికి వచ్చిన జనం తడిసి ముద్దైపోయారు.

ఎ.ఐ.సి.సి. సమావేశం కోసం వేసిన పందిళ్ళకు చిల్లులువడి వర్షపునీరు లోపలికి ప్రవహించటం మొదలు పెట్టింది.

సమావేశం తర్వాత ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఇందిరా గాంధి మాట్లాడటం ప్రారంభించటంతోటే ఈ వర్షం మొదలయింది.

విదేశీ సాయంపై ఆశలు పెట్టుకోవద్దు

వర్తమానదేశాలకు ప్రపంచబ్యాంకు హితవు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25

వర్తమానదేశాల అభివృద్ధికి, అభివృద్ధి చెందిన దేశాలనుండి సహాయం లభించే అవకాశాలు ఏమంత పెద్దగాలేవు అని ప్రపంచ బ్యాంక్ ఏడుదలచేసిన తన వార్షిక నివేదికలో తెలియజేసింది.

వర్తమాన దేశాల అభివృద్ధి పథకాలు అప్పుడే గత ఐదేండ్లుగా స్తంభించిపోయి వున్నవి. పారిశ్రామిక దేశాలు వాటికి అదుకోవడ అవసరం అని యీ నివేదిక చెప్పింది. తోత్తో, వర్తమాన దేశాలు తమ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణను కూడా మెరుగు పరచుకోవాలని సలహా యిచ్చింది.

లోగడదెందు సంవత్సరాలలో పోల్చినప్పుడు 1965లో యీ వర్తమాన దేశాలలో కొన్ని ప్రోత్సాహకరమైన ధోరణులు కన్పించినా, ప్రపంచ పరిస్థితి వాటియభివృద్ధికి అనుకూలం లేక పోయింది. గడచిన ఐదు సంవత్సరాలలోలో యీ దేశాలకు పారిశ్రామిక దేశాలనుండి లభించే సహాయం స్థాయి ఎదుగూ బొదుగూ లేకుండా వుండిపోయింది.

వర్తమాన దేశాల దీర్ఘకాలిక అభివృద్ధి పథకాలకు, విదేశీ మారక ద్రవ్యం అందుబాటులో అస్థిరత కూడా పెద్ద ప్రతిబంధకంగా వుంది.

సమీప భవిష్యత్తులో ద్రవ్యత ఒప్పందాల ద్వారా యీ దేశాలకు లభించే సాయం అతిస్వల్పంగా మాత్రమే వుండేలా కన్పిస్తున్నది.

అంతర్జాతీయ రంగంలో సంఘర్షణలు, విదేశీమారకం చెల్లింపులో చిక్కులు, పెట్టుబళ్ళ మార్కెట్‌లోనూ, పెట్టుబళ్ళను ఎగుమతిచేసే దేశాల్లో ఆర్థిక వ్యవహార సంబంధమైన యిబ్బందులు, వర్తమాన దేశాల ఎగుమతి ఆర్జనల తగ్గుదలయివన్నీ ఈ పరిస్థితికి కారణమని నివేదిక పేర్కొన్నది.

భారత్ ప్రస్తావన

ఈ నివేదిక భారత దేశానికి ఎదురవుతున్న చిక్కులను కూడా పర్యాలోచించింది. 1965 సంవత్సరంలో పాకిస్తాన్‌తోసంఘర్షణ చోటుచేసుకోడం భారతదేశానికి యీ విషయంలో చిక్కు తెచ్చిపెట్టింది. ఈ సంఘర్షణవల్ల రెండు దేశాలుకూడా చాలా విలువైనవనరులు నష్టపరచుకున్నవి. ఈదేశాలకు సాయంచేసే విషయంలో సహాయకదేశాల ఆసక్తిలోపించడానికి గూడా యిది కారణమైంది.

వ్యవసాయ రంగంలో వైఫల్యం అనేది యీనాడు మనందాన్ని వేధిస్తున్న ప్రధాన సమస్యల్లో ఒకటనీ, ఆ రంగంపట్ల బ్యాంక్ యితోధికశ్రద్ధ చూపవారంభించిందనీ అనివేదిక తెలియజేసింది.

ప్రధానికొచ్చిన్‌లోని కేంద్ర ఉద్యోగుల విజ్ఞప్తి

ఎర్నాకుళం, సెప్టెంబరు 25

కొచ్చిన్ నగరాన్ని 'ఎ' తరగతి కేంద్రంగా గుర్తించి, అందు కనుగుణంగా కరువుభత్యం యివ్వడ అర్హత అల వెన్నులను మంజూరు చేయవలసిందిగా కోరుతూ ఆ ప్రాంతంలోని కేంద్ర ఉద్యోగుల సంఘాల తరపున నేటి సాయంత్రం ప్రధాని ఇందిరాగాంధికి ఒక మెమొరాండం సమర్పించారు.

విజయవాడ సిటీబస్‌లపై ఓవర్‌లోడ్ కేసులు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, సెప్టెంబరు 25

ఓవర్‌లోడ్ చేసినందుకు నిన్న, మొన్న విజయవాడలో నాలుగు సిటీబస్సులను అధికార్లు పట్టుకున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. మోటార్ హెవీ వెహికల్స్ యిన్‌స్పెక్టర్ శ్రీ మాధవరావు, ఈ కేసులను పట్టుకున్నట్లు కూడా తెలుస్తున్నది.

మొన్న ఎ. పి. కె. 6124 బస్ 7 టిక్కెట్లు, ఎ. పి. కె. 2745 నెంబరు బస్సు 7 టిక్కెట్లు, ఎ. పి. కె. 9 నెంబర్ బస్ 3 టిక్కెట్లు ఓవర్ లోడ్ చేశాయి. నిన్న ఎ. పి. కె. 6644 నెంబర్ బస్ 15 టిక్కెట్లు ఓవర్‌లోడ్ చేసింది.

కొంతమంది సిటీబస్ యజమానులు హైకోర్టు స్టే ఉత్తర్వు తేవటంద్వారా 4 మాసాంనుండి తాత్కాలికంగా తిరుగుతున్న 14 బస్‌లు పర్మిట్లు గడిచిన 12 వ తేదీ తర్వాత పొడిగించడానికి వీలులేకుండా చేసిన సంగతి పత్రికా పాఠకులకు విదితమే.

14 బస్‌లు అకస్మాత్తుగా ఆగిపోవటంతో ప్రయాణీకుల రద్దీ తిరిగి ఎక్కువయ్యింది. దానిని అసరాగా తీసుకుని పాత బస్ యజమానులు ఓవర్‌లోడ్ చేయడం ప్రారంభించారు.

ఓవర్‌లోడ్ చేసి పట్టుబడ్డ ఎ.పి.కె. 6124, 6644 బస్సు యజమానులు సదే ఆర్డర్ తెచ్చిన వారిలో వున్నారు.

గోవా భవిష్యత్తు నిర్ణయించడానికి జన వాక్యసేకరణ జరపాలని గోవన్‌పార్టి డిమాండ్ చేసింది.

తుఫాన్‌వల్ల జపాన్‌లో 300 మంది దుర్మరణం

మూడు గ్రామాలు పూర్తిగా తుడిచిపెట్టుకు పోయిన దారుణ ఉదంతం : 8 ఓడలు మునక

టోకియో, సెప్టెంబరు 25

ఈరోజు తెల్లవారుజామున ఉత్తర, మధ్య జపాన్ ప్రాంతాల్లో వచ్చిన పెనుతుఫాన్ ఫలితంగా 300 మందికిపైగా దుర్మరణంపాలయ్యారు మరో 700 మంది గాయపడ్డారు. అనేక మంది జాడతెలియటంలేదు.

4వేల యిండ్లు పూర్తిగా ధ్వంసమయినాయని పోలీసులు చెప్పారు. మరో 1554 యిండ్లు పాక్షికంగా నష్టమైనాయి.

374 బోట్లు రోడ్డును, 35 బోట్లు రైలు రోడ్లకు గండ్లుపడ్డాయి.

8 ఓడలు సముద్రంలో మునిగిపోయాయి. ఏడు కొట్టుకుపోయాయి. 13 ఓడలకు నష్టం జరిగింది.

6,141 గృహాలలోని 40 వేల మందికి ఆస్తినష్టం సంభవించింది.

ఫూజీ పర్వతంవద్దగల మూడుగ్రామాలు, కొండ చరియలు జారిపడటంవల్ల పూర్తిగా నామరూపాలు లేకుండా పోయాయి. ఈ గ్రామాల్లో 33 మంది మరణించారు. 60 మంది జాడ తెలియటంలేదు. 23 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ గ్రామాలలోని యిండ్లు పూర్తిగా విరిగిపడిన కొండచరియల క్రింద కప్పుడిపోయాయి.

ఫూజీకొండ దిగువన వున్న ఉష్ణజల కాసారాలవద్దగల 8 నత్రాలలో ఏడుకూలిపోయాయి. ఈ నత్రాలలో వున్న 31 మంది అతిథులు, యిద్దరు ఉద్యోగులు మరణించారు. మరో వేయిమంది ప్రాణాలు దక్కించుకొని బయటపడ్డారు. తుఫాన్‌కంటె కొండ చరియలు విరిగి పడటంవల్ల ఎక్కువ స్థాలు సంభవించాయి

గడచిన ఆరేండలో జపాన్ ఎన్నడూ ఇటువంటి తీవ్ర తుఫాన్ ప్రమాదానికి గురికాలేదు.

ఈరోజు సాయంత్రానికి తుఫాన్ తీవ్రత కొంత తగ్గింది. నష్టాలు ఇంకా పెరగవచ్చునని భయపడుతున్నారు.

తుఫాన్‌లో చిక్కుకున్న లైబీరియా ఆయిల్ టాంకర్ ఒకటి షిమిజు హార్బర్‌లో బంగరంలాగా తిరిగింది. ఫలితంగా దానిలోని క్రూడాయిల్ సముద్రంలో పడింది. ఈ ఆయిల్‌కి నిప్పు అంటుకోకుండా దేవుడి కాస్త తగువర్షాలు తీసివుంటున్నారు.

మరో జపాన్ ఓడలోని 15 గురు నావికులు గల్లంతు అయ్యారు.

సముద్రతరంగాలు, పెనుగాలుల తాకిడి టోకియోనుకూడా తగిలింది.

రాయపూర్‌లో కర్ఫ్యూ సడలింపు

రాయపూర్, సెప్టెంబరు 25

నిన్న ప్రకటించిన కర్ఫ్యూ ఉత్తర్వులను ఈరోజు రాయపూర్ జిల్లా అధికారులు సడలించారు. అవసరమయిన పనులకోసం ప్రజలు వీధుల్లోకి వస్తున్నారు.

కాంగ్రెస్ నాయకులకు గుండె దిటవు కల్గించడానికి యత్నం

ప్రతిపక్షాల ప్రచారంచూసి బెదిరిపోవద్దని ఏ. ఐ. సి. సి. లో ఇందిరా గాంధి ప్రసంగం

శాస్త్రినగర్ (ఎన్నికుళం) సెప్టెంబరు 25

ప్రతిపక్షాల ప్రచారం చూచి కాంగ్రెస్‌వాదులు అధైర్యపడవద్దని ఐక్యంగా పట్టుదలతో దేశాభివృద్ధికిపనిచేయాలని ప్రధానిఇందిరా గాంధి ఈరోజు ఏ ఐ. సి సి సమావేశంలో ప్రసంగిస్తూకాంగ్రెస్‌వాదులకు ధైర్యం చెప్పారు.

"దేశం మనవెనుక వుంది. స్థానిక సమస్యలపై ప్రజలు అప్పుడప్పుడూ కోపం రావటం సహజమే" అని ఆమె అన్నారు.

ఎన్నికల ప్రణాళికపై జరిగిన చర్చలో ప్రధానమంత్రి పార్లాంటా గత 19 సంవత్సరాలుగా సాధించిన అభివృద్ధి గణనీయమైనదని, కొన్ని లోపాలు, పొరపాట్లు జరిగిన మాట యథార్థమని అన్నారు, లోపాలను భూతద్దంలో చూడడం సబబుకాదని చెప్పారు." చిక్కులు, లోపాలు అనేవి ప్రభుత్వం వృద్ధిలోనివేమీకావు. అభివృద్ధి క్రమంలో సహజంగా ఎదురయ్యేవే అవని అన్నారు.

"కొత్తరూపం ధరించిన ప్రతిపక్షాల ప్రచారం చూచి మనం అధైర్యపడకూడదు. కామరాజ్ నాయకత్వాన యావత్ దేశాన్ని ముందుకు తీసుకుపోవటానికి మనందరం కలసి కట్టుగా పనిచేయాలి" అన్నారు.

ముందుకు పురోగమించి 1967 ఎన్నికల్లో విజయం సాధించాలి. ఎన్నికల ప్రణాళికలో కార్యక్రమాలను జయప్రదంగా అమలు జరపటానికి తగినంత మెజారిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించాలని ఇందిరాగాంధి చెప్పారు.

బ్యాంకుల జాతీయకరణ గురించి ప్రస్తావిందకుండా, ప్రభుత్వ కంట్రోలుక్రింద పరిశ్రమలు, సంస్థలు సమర్థవంతంగా పని చేసేటట్లు చేయటం మొదటి కర్తవ్యమని అన్నారు.

"ప్రభుత్వ అజమాయిషీ క్రిందగలసంస్థలు సమర్థవంతంగా పనిచేయటం మొదలుపెడితే సమానత్వసాధనకు యింకా ఏమివర్యతీసుకోవాలో తర్వాత ఆలోచించవచ్చు.

ప్రణాళికలోని కొన్ని మాటలను పదేపదే పేర్కొనవద్దని కాంగ్రెస్ వాదులను విజ్ఞప్తి చేస్తున్నాను, మాటలు కొక్కి చెప్పినంత మాత్రాన ప్రయోజనంలేదు. కార్యాచరణ ముఖ్యం. మనం చేసే పని అర్థవంతంగా ఉండాలి.

కొచ్చిన్‌లో నౌకా నిర్మాణ కేంద్ర స్థాపన తప్పదు. బహుశా అది హంబర్గ్ కేంద్రం అంత పెద్దదిగా వుంటవచ్చు. నౌకా నిర్మాణ కేంద్ర స్థాపనలో జాప్యం జరిగిన మాట యథార్థం.

పరిశ్రమలు పెట్టడం అనేది కేవలం ఏకొన్ని రాష్ట్రాలకోసంకాదు. మొత్తం దేశ ప్రయోజనాలకు, అభివృద్ధికి అని కావాలి.

భారతదేశంలాంటి పెద్దదేశాన్ని ఎదుర్కొనే అనేక సమస్యలను ప్రజలు గుర్తించాలి. కావలసిన వసులన్నీ ఒక్కరోజునే జరగటం అసంభవం.

మనకాళ్ళమీద మనం నిలబడటానికి చేయాల్సిన ప్రయత్నం చాలకష్టమయినదైనదే. మనకాళ్ళమీద మనం నిలబడగలిగిన స్థితి చేరేటానికి కాలం దగ్గర పడకోర్తే ఎక్కువ చిక్కులు ఉత్పన్నం అవుతాయి. వాటిని ఐక్యంగా దీక్షతో పరిష్కరించుకోవాలి.

వాతావరణం

మద్రాసు, సెప్టెంబరు 25

రానున్న 48 గంటలలో ఆంధ్రలోని అన్ని జిల్లాలలోనూ మైసూరు, మద్రాసు రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలలోనూ ఉరుములతో కూడిన జల్లులు పడతాయి.

వియత్నాంలో జోక్యం కల్గించుకొనేహక్కు ఐరాసకు లేదు : జెక్ ప్రధాని గౌరవార్థం జరిగిన హానోయ్ విందులో ఫామ్‌వాన్‌డాంగ్ స్పష్టీకరణ

హాంగ్‌కాంగ్, సెప్టెంబరు 25

వియత్నాం వ్యవహారంలో జోక్యం కల్గించుకునే అధికారం బహుశ యీ షణ్మాత్రం కూడాలేదు. అమెరికా ఆ సంస్థను వియత్నాంలో తన దురాక్రమణను సమర్థించుకొనేటందుకు సాధనంగా వినియోగించుకో జూస్తున్నది అని వియత్నాం ప్రజాధిపతి (ఉత్తర వియత్నాం) ప్రధాని ఫామ్‌వాన్ డాంగ్ నిన్నరాత్రి హానోయ్‌లో జరిగిన ఒక పెద్ద విందులో చెప్పారు.

ఉత్తర వియత్నాంను సందర్శించే బృందం జెకోస్లోవేకియా ప్రధానాయకత్వాన హానోయ్‌కి వచ్చిన ఒక ప్రతినిధివర్గం గౌరవార్థం నిన్న రాత్రి అధ్యక్ష ప్రాసాదంలో ఈ విందు జరిగింది.

అమెరికా చేసిన తాజా శాంతి ప్రతిపాదన పట్ల బూటకమని పామ్‌వాన్‌డాంగ్ తిరస్కరించారు. ఉత్తర వియత్నాం ప్రభుత్వమూ, దక్షిణ వియత్నాం ప్రజాముక్తి సంఘటన విధించిన షరతులను నమ్మితే నేనే అమెరికాతో సంప్రతింపులు సాధ్యం అని ఆయన అన్నారు.

ఈనాడు యుద్ధం జరుగుతున్నది వియత్నామ్ గడ్డమీదనే. అందుకని వియత్నామీయులు కంటే మిన్నగా శాంతిని వాంఛించేవారు మరెవ్వరూ వుండబోరు. అయితే వారికి న్యాయమైన శాంతికావాలి. అది తమ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు భద్రతకల్పించేదై వుండాలి. అమెరికా దురాక్రమణదారులు యినుపపాదాలక్రింద లభించే శాంతి వారికి అమోదంకాదు అని ఆయన అన్నారు.

దేశరక్షణ సంప్రతింపులంటూనే వియత్నాం ప్రజాప్రయోజనాలకు విరుద్ధమైన అవసరపు షరతుల్ని అమెరికా విధిస్తున్నది.

అమెరికా హనోయ్‌ని, చేరల్నీ నిరోధించగలనని వారంతా, మా ప్రభుత్వమూ, వియత్నాం విముక్తి సంఘటనాధినేతలు చెప్పుతున్నారు అని ఫామ్‌వాన్‌డాంగ్ తమ ప్రసంగంలో చెప్పారు.

హనోయ్‌కి రష్యా సరకుల ఎగుమతిలో అపార అభివృద్ధి

మాస్కో, సెప్టెంబరు 25

1964 తర్వాత ఉత్తర వియత్నాంకు సోవియట్ సైనికసామాగ్రితోపాటు సాధారణ వస్తువుల ఎగుమతులు కూడా అపారంగా పెరిగాయి.

1964 లో ఉత్తర వియత్నాంకు సోవియట్ ఎగుమతిచేసిన సాధారణ వస్తువుల విలువ 4.21 కోట్ల రూబుళ్ళవుంటే, నిలుపటి 6.74 కోట్లకు పెరిగింది.

ఉత్తర వియత్నాంకు సోవియట్ యూనియన్ అపారంగా లయిన సరకులను సైనికసామాగ్రిని ఎంతెంత, వాటి వివరాలు ప్రకటించబడలేదు

121 మేట్రిక్ టన్నుల పెట్రోలియం ఉత్పత్తుల్ని నిలుపు అమెరికా యూనియన్ హనోయ్‌కి పంపించింది.

ఉత్తర వియత్నాం నుంచి సోవియట్ దిగుమతులు తగ్గాయి.

1964లో సోవియట్ యూనియన్ ఉత్తర వియత్నాం నుంచి దిగుమతి చేసుకున్న సరుకుల విలువ 3.13 కోట్లు రూబుళ్ళు అయితే నిలుపు 2 కోట్లకు పడిపోయింది.

విమానప్రమాదంలో నాబర్ట్ తెనడీ దామదరి మరణం

రిగిస్స్, సెప్టెంబరు 24

సెనెటర్ రాబర్ట్ కెనడి దామదరి ద్వారా ఎన్. అమెరికాలోని ఇవాన్ రాష్ట్రంలో జరిగిన విమానప్రమాదంలో మరణించారు.

స్వయంచలన యంత్రాల ప్రవేశానికి నిరసన

ఏ. ఐ. సి. సి. ముందు పెద్ద ప్రదర్శన : కాంగ్రెస్ అధ్యక్షునికి విజ్ఞాపన

శాస్త్రినగర్, సెప్టెంబరు 24

స్వయంచాలక యంత్రాల ప్రవేశపెట్టే ఎత్తుకలను నిరసనగా యీరోజు ఎ.ఐ.సి.సి. సమావేశం జరుగుతున్న ప్రాంతంలో విపక్ష పరిశ్రమలకు చెందిన పనివారు, ఉద్యోగులు ఒక పెద్ద ప్రదర్శన జరిపారు.

ఈ సమస్యపై నిన్ననే వారి ప్రతినిధులు కాంగ్రెస్ అధ్యక్షునికి ఒక మెమొరాండం అందజేశారు.

బ్యాంకులు, బీమా కంపెనీలు మొదలైన సంస్థల్లో స్వయంచాలక యంత్రాలను, ఎలక్ట్రానిక్ పరికరాలను ప్రవేశపెట్టే పనివారు అమొరాండంలో తమ ఆవేదనం తెలియజేశారు.

దేశంలో ఒకవైపు నానాటికీ నిరుద్యోగం పెరిగిపోతూ వుండగా విపక్ష ఉపాధి సంస్థల్లో యిలాంటి యంత్రాల ప్రవేశాన్ని అంతంచేయడం ప్రభుత్వం ప్రకటించబడుతున్న మూల విధానాలకే విరుద్ధం, వాటికోసం అమూల్యమైన విదేశీ మారక ద్రవ్యం వెచ్చించడం అనావశ్యకం అని యీ మెమొరాండంలో తెలియజేయడం జరిగింది.



విశాలాంధ్ర

నాగార్జునసాగర్ నిర్మాణం మందగించే ప్రమాదం!

వ్యవసాయ రంగంపై దృష్టిని కేంద్రీకరించి, ఉత్పత్తిని పెంచి, ఆహార స్వయం సమృద్ధిని సాధించితే గాని, భారతదేశం ప్రస్తుత మెదుర్కొంటున్న సంక్షోభంనుండి బయట పడలేదని ఒక వైపున ప్రభుత్వాధినేతలు చెబుతుంటారు. కాని ఆహారకొరతను తీర్చేందుకు వెన్వెంటనే ఫలితాలనిచ్చే నాగార్జున సాగర్ వంటి నిర్మాణాలను తక్షణమే పూర్తి చేసేందుకు దీక్ష ఆచరణలో కన్పించదు.

లోగడ కేటాయించిన డబ్బంతా ఖర్చయినందున ఆ దనంగా 12 కోట్ల రుణం కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తేగాని నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణ కృషి కొనసాగదని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కేంద్రానికి నచ్చ చెప్పేందుకు సాంకేతిక నిపుణులు ఢిల్లీ వెళ్ళారు. పార్లమెంటులోని అన్ని పార్టీలకు చెందిన ఆంధ్ర సభ్యులు ప్రధాన మంత్రికి నివేదించారు.

చివరకు కేంద్ర ప్రభుత్వం తాత్కాలికంగా 4 కోట్ల అప్పును మాత్రమే మంజూరు చేసింది.

కాని ఈ మొత్తం ఏ మూలకూ చాలనందున నిర్మాణంలో పాల్గొంటున్న వందల కొలదీ నిపుణులను, వేల కొలదీ కార్మికులను తొలగించడం తప్పనిసరవుతుందని వార్తలు తెలుపుతున్నాయి.

కేంద్రం ఇస్తానంటున్న అదనపు సహాయం కేవలం 'పెండింగ్' బిల్సు చెల్లింపుకే చాలదని రాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి ప్రకటించారు.

29 వ తేదీన జరిగే నాగార్జున సాగర్ కంట్రోల్ బోర్డు కార్మికులను ఉద్యోగులను తగ్గించే విషయమై అంతిమ నిర్ణయం చేస్తుందని కూడ తెలుస్తోంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఏలుతున్న కాంగ్రెసు అధినేతలకు హృదయపూర్వకంగా నిజాయితీతో ఆహారకొరతను తీర్చాలనే దీక్ష వుంటే ఇలాంటి అపసవ్యం జరుగకూడదు. వందకోట్లపైగా పెట్టుబడితో పదేళ్ళక్రమపడి నిర్మించిన ప్రాజెక్టును డబ్బులేదనే సాకుతో చివరిదశలో నిర్మాణాన్ని ఆపుజేసినా, 'బెంబో' తగ్గించినా అంతకంటే తెలివితక్కువ మరొకటి వుండబోదు. సిద్ధాన్నాన్ని మంటగలిపిన మూర్ఖత్వం అనిపించుకుంటుంది.

కాబట్టి కేంద్ర ప్రభుత్వం నాగార్జునసాగర్ సత్వర నిర్మాణానికి అవసరమైన నిధులను తప్పనిసరిగా కేటాయించాల్సి వుంటుంది. లేనిచో ఆహార స్వయం సమృద్ధిని గురించి ప్రభుత్వాధి నేతలు చెప్పే కబుర్లు కేవలం మోసపు వాగ్దానాలుగా మాత్రమే ప్రజలు ఎంచుతారు.

ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు, రాష్ట్రంలోని అన్ని పార్టీలవారు సమైక్య కృషికి పూనుకోవాలి. పరిశ్రమల నిర్మాణంలో అనేక విధాల ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగింది. అదలావుండగా, పూర్తి చేయవలసిన నాగార్జునసాగర్ పని కుంటుపడిందంటే ఎంత మాత్రం సహించమని ప్రజలంతా ఎలుగెత్తి చాటాలి.

చైనా సాంస్కృతిక విప్లవంపై స్పానిష్ కమ్యూనిస్టుపార్టీ అధికార పత్రిక తీవ్ర విమర్శ

చైనా కమ్యూనిస్టు పార్టీలో గతంలో తీవ్రవాద వైఖరులను అవలంబించిన వారు క్రమేణా తమ వైఖరులను మార్చుకొని, కొత్త మెజారిటీగా ఏర్పడుతున్న తరుణంలో, అలాంటి మెజారిటీ ఏర్పడకుండా అరికట్టడానికి తలపెట్టబడిన "సైనిక తిరుగుబాటు" వంటిదే "సాంస్కృతిక విప్లవం" అని స్పానిష్ కమ్యూనిస్టు పార్టీ అధికార పత్రిక "ముందో అబ్రేవో" వివరించింది.

"వియత్నామ్ స్వాతంత్ర్యానికై సాగుతున్న పోరాటం: చైనాలోని "మహాశ్రామిక విప్లవం" అనే శీర్షికక్రింద 'ముందోఅబ్రేవో' పత్రిక ఈ వ్యాసాన్ని ప్రచురించింది.

మార్క్సిస్టు మూలగ్రంథాలలోని బోధనలన్నింటినీ, వివిధ విప్లవాల అనుభవాలన్నింటినీ చైనాలోని "మహాశ్రామిక సాంస్కృతిక విప్లవం" అప్రతిష్ఠపాలైనందున ఆ పత్రిక విమర్శించింది.

"రెడ్‌గార్డులు" సాగిస్తున్న సాంస్కృతిక విప్లవ నిజస్వరూపాన్ని గ్రహించడానికి ఈ క్రింది అంశాలు చాలు.

మావోసేటుంగ్ దీవెనలతో ఈ సాంస్కృతిక విప్లవం సాగుతున్నది. "పాత సంస్కృతికి" మరణశిక్ష విధించారు. దానికి ప్రీతి నిర్వం వహించే ప్రతిదానిని ధ్వంసం చేశారు. అనంతరం రెడ్‌గార్డులు ఎలుగెత్తి చాటుతున్నారు. "వర్తమాన కాలంలో మన భుజస్కంధాలపై పడిన అత్యంత మహోజ్వలమైన అత్యంత తక్షణావసరమైన అత్యంత ప్రధానమైన కర్తవ్యం ఏమంటే "అధ్యక్షులు మావో రచనలను ప్రచురించడమే"అని వారు ప్రకటించారు

మావో గ్రంథాల ప్రతులు 3½ కోట్లు

ఇంతకు ముందు ప్రకటించిన మావో రచనల ప్రతులకంటేతోడు, ఇప్పుడు, అదనంగా 3 కోట్ల 50 లక్షల ప్రతులను అచ్చువేయాలని వారు నిర్ణయించారు. వీటి ప్రచురణకు అవసరమైన కాగితాన్ని, సాంకేతిక సౌకర్యాలను సమకూర్చుకొనడానికి వార్తా పత్రికలు వార, మాసపత్రికల ప్రచురణను నిలిపివేస్తున్నారు.

ఈ మధ్యనున్న కాంతకు, పారిస్సుకు - చైనాకు ఎలాంటి సంబంధం లేదు. సాంస్కృతిక సమస్యలను ఎదుర్కొనే మార్గం ఇది కాదే కాదు.

సోషలిస్టు న్యాయశాస్త్రాలను తూట్లు పొడవడానికి చేసిన దొంగ ఎత్తు ఈ "సాంస్కృతిక విప్లవం" అనడం వాస్తవం కాదా? ఒక కమ్యూనిస్టు పార్టీ పాలనలో గల ఒకానొక సోషలిస్టు దేశంలో "సాంస్కృతిక విప్లవం" నిర్వహించడానికి వీధి గలాటాల పద్ధతిని చేపట్టవలసిన కర్మమే వచ్చింది?

ప్రాచీన సంస్కృతి చిహ్నాలను, కళాఖండాలను, సాహిత్యాన్ని సర్వనాశనం చేయడంతోపాటు సోవియట్ యూనియన్‌పైన నిందాపూర్వకమైన దాడులు చైనాలో సాగిస్తున్నారు. నిగ్గు మాలిన కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారు. అనే విషయాలలో మహత్తర మహోజ్వల లక్షణాలను సంతరించజేసుకొన్న చైనా విప్లవ చరిత్రకు ఈ చర్యలు తీరని అప్రతిష్ఠను, కళంకాన్ని తెచ్చిపెడుతున్నాయి.

ఒకవైపున అమెరికా వియత్నామ్‌పై మహాదారుణమైన విమానదాడులు సాగిస్తూ తన దురాక్రమణ యుద్ధాన్ని విస్తరింపజేస్తున్న సమయంలోనే, సోషలిస్టు చైనాలో జరుగనున్న రెండులోజులపాటు బ్రహ్మాండమైన ప్రదర్శనలను సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా ఏర్పాటు చేయడాన్ని ఏవిధంగా అర్థం చేసుకోవాలి?

ఇది అమెరికాకైతే ఉపయోగపడేవిధంగా హోనివ్వటం వంటిదే కాదా? మాటలలో సామ్రాజ్యవాదాన్ని ఎంత ఘాటుగా విమర్శించినప్పటికీ, చేతల్లో సోషలిస్టు శిబిరాన్ని దుర్బలపర్చి, కమ్యూనిస్టు ఉద్యమాన్ని దెబ్బ తీస్తే, సోవియట్‌పై దాడి చేస్తామని అమెరికన్లకు హామీ యిచ్చినట్లవుతుంది కాదా? అని స్పెయిన్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక బాటాగా ప్రశ్నించింది.

రష్యా, నిక్సాల మధ్య టెలిఫోన్ పద్ధతిని త్వరలో ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తున్నది.

విదేశీ వ్యాపారంలో:

రూపాయి విలువ తగ్గింపు వలన కోట్లకొలది నష్టం

రూపాయి విలువ తగ్గింపు ద్వారా ఎగుమతి దిగుమతి వ్యాపారంలో దేశం ఎలా నష్టపోతున్నదో ఇంతకుముందు వివరించాను. కాని రూపాయి విలువ తగ్గింపు ద్వారా ఎగుమతులు బాగా పెరుగుతాయి; అందువలన మనకు కావలసిన విదేశీ మారకం దిగుమతులకోసం)లభిస్తుంది అనే వాదనను ప్రోత్సహించేస్తోంది. ఇది యెంతవరకు సాధ్యమో చూద్దాం. మనదేశంలో మనకున్న ఉత్పత్తి శక్తినిబట్టి, విదేశాలలో మనచున్న మార్కెట్‌ను బట్టి మన ఎగుమతులు క్రమంగా పెంచుకుంటూ వచ్చాము.

రెండవ ప్రణాళికా కాలంలో మొత్తము రు 3046 కోట్లు లేదా సంవత్సర సరాసరి 609 కోట్లు ఎగుమతులు, మూడవ ప్రణాళికా కాలంలో రు. 3812 కోట్లు లేదా సంవత్సర సరాసరి రు 762 కోట్లు ఎగుమతులు జరిగాయి.

అంటే మూడవ ప్రణాళికా కాలములో ఎంతో ప్రయత్నముచేసి ఎగుమతి దారులకు అనేక సౌకర్యాలు, ఎగుమతిమంకాల తగ్గింపు పన్నులు తీసివేత మొదలగునవి కలిగించి, రెండవ ప్రణాళిక కంటే మూడవ ప్రణాళికా కాలంలో మనం ఎగుమతులు 25% మాత్రం పెంచగలిగాము.

ఎగుమతుల స్వభావంలో మార్పు

ప్రస్తుతం నాల్గవ ప్రణాళికా కాలంలో రు. 5100 కోట్లు (రూపాయలు విలువ తగింపునకుముందు) ఎగుమతులు జరపాలని నిర్ణయించబడినది అంటే మూడవప్రణాళికకంటె 34% అధికముగా ఎగుమతులు జరపాల్సి వున్నది. కాని రూపాయి విలువ తగ్గింపు వలన మన ఎగుమతుల స్వభావమెంతోమారిపోయినది. రూపాయి విలువ తగ్గింపునకు పూర్వము రు 4.76 పైసల సరుకు ఎగుమతిచేస్తే 1 డాలరు వచ్చేది. ఈనాడు రు 7.50 ల సరుకు ఎగుమతి చేస్తేనే ఒక డాలరు వస్తుంది. అందువలన నాల్గవ ప్రణాళికలో చెప్పినట్లు రు 5100 కోటు విలువ గలిగిన విదేశీ మారకం కావాలంటే, రు 5100 కోట్లు విలువ గలిగిన సరుకు ఎగుమతి చెస్తేనే చాలదు. అంటే ఈనాడు రు 8030 కోట్ల రూపాయలు విలువ గలిగిన సరుకులు ఎగుమతి జేస్తేనే కాని పూర్వము 5100 కోట్ల రూపాయలకు వచ్చే విదేశీ మారకము రాదు. (12 రకాల ఎగుమతి సరుకుల మీద ప్రభుత్వం కొంత ఎగుమతిసుంకాలను విధించినది. అంత మాత్రముచేత పరిస్థితి పెద్దగా మారదు.)

అందువలన మన ఎగుమతులు నాల్గవ ప్రణాళిక అంచనాను చేరుకోవాలంటే, మూడవ ప్రణాళికా కాలంలో జరిగిన ఎగుమతి వ్యాపారం కంటే నాల్గవ ప్రణాళికా కాలములో 110% ఎక్కువగా జరగాల్సి వున్నది. ఇది ఈనాటి పరిస్థితులలో అసంభవమైన విషయంగా కనపడుతుంది. లేదా 5100 కోట్ల రూపాయలకే మన ఎగుమతులు జరిగినా, ఆవరణలో మనకువచ్చే విదేశీమారకం మూడవ ప్రణాళికలో సంపాదించిన దానికంటే దాస్తిపుంటుంది.

వ్రతం చెడ్డా ఫలం దక్కలేదు

అందువలన వ్రతం చెడ్డా ఫలం దక్కలేదనే సామెత అక్షరాలా నిజమయింది. ఎగుమతులకు, దిగుమతులకు విపరీతమైన తేడా వస్తుంది.

రెండవ విషయం మనదేశంలో సరకులు 11%అధికంగా ఎగుమతిచేయటానికికావలసిన ఉత్పత్తి జరగటానికి ఎంతవరకు అవకాశాలున్నాయి? మన గత ప్రణాళికల అనుభవాలు ఈ ప్రణాళికలో వివరంగాలలో సాధించదలచిన ఉత్పత్తుల పెరుగుదల అంచనాలను బట్టి చూచినప్పుడు ఇది సాధ్యం కాదని తేలుతుంది.

ముఖ్యంగా విదేశాలకు ఎగుమతి చేయబడే చక్కెర, నూనెవిత్తనాలు; ప్రత్తి, జనపనార, మిర్యాలు, ఏలకులు, అల్లము, జీడిపప్పు, పొగాకు, మొదలగునవరకులు ఉత్పత్తి పెరుగుదల, నాల్గవ ప్రణాళికలో ఎగుమతి చేయవలసిన అంచనాలకు సరిపోదు. ఈ క్రింది పట్టికను చూచిన విషయం అర్థమవుతుంది.

శ్రీ గుజ్జుల యల్లమందా రెడ్డి (యం. పి.)

నాలుగో ప్రణాళికలో ఆహారోత్పత్తి అంచనా

సరుకు	ప్రమాణం	1965-66	1970-71
ఆహార ధాన్యాలు	మిలియన్ టన్నులు	90.0	120.0
చెరకు	"	11.0	13.5
నూనె విత్తులు	"	7.5	10.7
పత్తి	మిలియన్ బేళ్ళు	6.3	8.6
జనపనార	"	6.2	9.0
మెస్టా	"	1.3	2.0
మిరియాలు	మి॥ వేల టన్నులు	30.0	35.0
ఏలకులు	"	3.3	3.8
అల్లం	"	22.0	27.0
జీడిపప్పు	"	136 0	323.0
పొగాకు	మిలియన్ టన్నులు	0.4	0.5

నాల్గవ ప్రణాళికలో యిచ్చిన ఈ అంచనాలను బట్టి వ్యవసాయోత్పత్తులు 31.3% ఆహార ధాన్యాల ఉత్పత్తి 33.3% మరియు ఆహారేతర వస్తువుల ఉత్పత్తి 26% 5 సంవత్సరాలలో పెరుగవలసివున్నది. ఎకరా 1 కి 26% ఆహారధాన్యాలు, 20% నూనె విత్తులు 30% ప్రత్తి 14% చక్కెర దిగుబడి పెరుగుతుందనే ఆవరణ యోగ్యముకాని అంచనాలమీద ఆధారపడి పై విధంగా వ్యవసాయ వస్తువుల ఉత్పత్తి పెరుగుతుందని అంచనా వేశారు. వాదనకోసము ఆ అంచనాలు సరైయినవని అనుకున్నా మూడవ ప్రణాళికకంటే, నాల్గవ ప్రణాళికా కాలములో 110% అధికంగా ఎగుమతులు చేయటానికి కావలసినంత ఉత్పత్తి మాత్రము కాజాలదు.

ఇక దేశములో పెరిగే జనాభాకు కనీసావసరాలకు కావలసిన వస్తువులు కావాలి. ఇదేమి చిన్న సమస్యకాదు.

దిగుమతులు చేసుకునే సరుకుల విలువ రూపాయి విలువ తగ్గింపు వలన ఏవిధంగా పెరిగిపోతుంది.

ఇవన్నీ దృష్టిలో వుంచుకొని చూచినట్లయితే రూపాయి విలువ తగ్గింపు మన ఎగుమతులు, దిగుమతుల సమస్యను పరిష్కరించడమోగా క్లిష్టము చేసినవి, దేశీయ, విదేశీ గుత్తపెట్టుబడిదారులు కోట్లకొలది ఎక్కువగా మన డబ్బు కాజేయటానికి తోడ్పడుతోంది.

వచ్చే ఫిబ్రవరిలో సాధారణ ఎన్నికలు శ్రీ సుందరం వెల్లడి

జైపూర్, సెప్టెంబరు 24

దేశ వ్యాపితంగా, సాధారణ ఎన్నికలు వచ్చే ఫిబ్రవరి 20 నుండి 26 వరకు జరుపడానికి పథకం వేయబడిందని. చీఫ్ ఎలక్షన్ కమిషనర్, శ్రీ కె. వి. కె. సుందరం నే డిక్కడ చెప్పారు.

జమ్ము, కాశ్మీరు, హిమాచల ప్రదేశ్ ఎన్నికలకు ఒక వారంకంటె యెక్కువ పట్టవచ్చునని అన్నారు. అయితే కార్యక్రమం యింకా పూర్తికాలేదని అన్నారు.

మద్రాసులో డి.ఎమ్.కె. ఎన్నికల వ్యూహం

బొంబాయి, సెప్టెంబరు 24

ఇతర ప్రతిపక్షాల సహకారంతో ద్రవిడ మున్నేత్ర కజగం ముద్రాసులో కాంగ్రెసు అధికారం నుంచి తొలగించడానికి ప్రయత్నిస్తున్నదని డి.ఎమ్.కె. శాసనసభాపక్షకార్యదర్శి శ్రీ మతయ్ అణాఫన్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

సీట్ల పంపిణీ విషయమై డి. ఎమ్. కె స్వతంత్ర, మార్క్సిస్టుకమ్యూనిస్టు, సోషలిస్టు, ముస్లింలీగ్, తదితర స్థానికపార్టీలు ఒక ఒప్పందానికి వచ్చాయని, భారతకమ్యూనిస్టుపార్టీతో ఇంకా చర్చలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.

శాసన సభలోని 234 సీట్లలో 150 స్థానాలకు డి. ఎమ్. కె. పోటీచేస్తుందని ఆయన తెలిపారు.

లఘుపరిశ్రమలకు కొన్ని సరుకుల ఉత్పత్తి కేటాయింపు కేంద్రమంత్రి వెల్లడి

కొట్టాయం, సెప్టెంబరు 24

కొన్నిసరుకుల ఉత్పత్తినిప్రత్యేకంగాలఘు పరిశ్రమలకు కేటాయించడంగురించి కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ సంజీవయ్య నేడిక్కడ కుట్టుమిషన్ల ప్యాక్టరీ విభాగానికి ప్రారంభోత్సవం చేస్తూ వెల్లడించారు.

దేశంలో అమెరికా నిపుణుల పర్యటన

బెల్గాం, సెప్టెంబరు 25

గ్రామీణ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరాను విస్తరించనే విషయమై కేంద్ర ప్రభుత్వానికి సిఫారసులు చేయడానికి దేశంలో పర్యటిస్తున్న నలుగురితో కూడిన అమెరికన్ నిపుణుల బృందం ఇక్కడకు వచ్చింది.

మద్రాసు ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

మద్రాసు, సెప్టెంబరు 25

రేపు ఉదయం ఎర్నాకులంనుండి ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం మద్రాసుకు తిరిగి వస్తారు. మధ్యాహ్నం ఢిల్లీ వెళతారు.

'నాడు పెట్టుబడిదార్లహింసలు నేడు రెడ్‌గార్డుల చెరలు'

చైనాలో ఒక కురువృద్ధుని స్వానుభవం

మాస్కో, సెప్టెంబరు 24

"విముక్తికి పూర్వం పెట్టుబడిదారులు నన్ను బాగా చితకకొట్టారు. ఇప్పుడు మళ్ళీ మీచేతుల్లో తన్నులుతిన్నాను"అని చైనాలోని ఒక రాష్ట్ర రాజధానినగరంలో ఒక వృద్ధుడు రెడ్‌గార్డులకు మొరబెట్టుకొన్న ఉదంతాన్ని 'ప్రావ్దా' పెకింగ్ విలేకరి చేర్కొన్నారు.

ఈ "సాంస్కృతిక విప్లవ" తతంగంలోని అంతర్యాన్ని ఈ క్రింది ఉదంతం స్పష్టంగా వ్యక్తం చేస్తున్నది.

పెకింగ్ నుంచి రెడ్‌గార్డుల దళం ఒకటి హార్బిన్‌నగరం వెళ్ళింది. అక్కడ పరిస్థితిని పరిశీలించి పెకింగ్‌నగరానికి తిరిగి వచ్చింది. ఆ నగర నాయకత్వం సక్రమంగానే పనిచేస్తున్నట్లు ఆ దళం నివేదించింది. అయితే ఆనివేదికను రెడ్‌గార్డుల కేంద్ర కార్యాలయంలో తిరస్కరించారు. మరొక రెడ్‌గార్డుల దళాన్ని హార్బిన్‌నగరానికి పంపించారు. ఈ రెండవదళం అక్కడకువెళ్ళి ఎన్నో కిరాతకాలు జరిపింది. స్థానిక కమ్యూనిస్టుపార్టీ నాయకులు, వారి భార్యల చేతులకు సంకెళ్లువేసి వారి మొహాలపై బురదజల్లి వీధులలో ఊరేగించిన దారుణ ఉదంతాన్ని కూడా 'ప్రావ్దా' విలేకరి చేర్కొన్నారు.

'పెకింగ్ పీపుల్స్ డెయిలీ' సంపాదకునిపై దాడి

చైనా కమ్యూనిస్టుపార్టీ అధికార పత్రిక-"పీపుల్స్ డెయిలీ" ప్రధాన సంపాదకుడు ఉలెన్ సీ పార్టీ వ్యతిరేక రిసిజనిస్టు ముఠాలోనివాడేనని చేర్కొంటూ రెడ్‌గార్డులు కరపత్రాలు పంచడం ప్రారంభించారని టాస్ వార్తా సంస్థ నేడు పేర్కొన్నది.

ఉలెన్ సీ నవచైనా వార్తా సంస్థ ప్రధాన సంపాదకుడు కూడా. చైనా పాత్రికేయుల సంఘాధ్యక్షుడు.

చైనా విజ్ఞాన శాస్త్ర పరిషత్ అధ్యక్షులు కొమోజో లోగడచేసిన ఆత్మవిమర్శతో సంతృప్తి చెందని రెడ్‌గార్డులు, ఆయనపై కూడా తిరిగి ప్రహారదాడిని ప్రారంభించారని 'టాస్' వివరించింది. ఆయన అధ్యక్షత గల కళా, సాహిత్య సంఘాలన్నింటిని రద్దు చేయాలని వారు డిమాండు చేస్తున్నారు.

మావో చిత్రపటాలను, బ్యాడ్జీలను అమ్మడానికి పెకింగ్‌లో ప్రత్యేకంగా దుకాణాలను తెరిచారు.

డాక్టర్లపై దాడి

కాంటన్‌లోని కొందరు డాక్టర్లపై రెడ్‌గార్డులు దాడులు సాగిస్తున్నట్లు తెలుస్తున్నది.

మావో ఆలోచనలను జీర్ణం చేసుకోలేని డాక్టర్లకు వైద్యనిపుణులని చెప్పుకొనే అర్హత వుండదని రెడ్‌గార్డులు వాదిస్తున్నారు.

పాతిపెట్టబడిన శవపేటికలపై యుద్ధం

పెకింగ్‌లో సమాధులలో పాతిపెట్టబడిన విదేశీ శవపేటికలపై కూడా రెడ్‌గార్డులు యుద్ధం ప్రకటించారు. ఆ సమాధులను రెడ్‌గార్డులు త్రవ్వి పారేస్తున్నారు.

తమ దేశస్థుల సమాధులను త్రవ్వి పారేస్తున్నందుకు ఫ్రెంచి, బ్రిటిష్ ప్రభుత్వాలు చైనా ప్రభుత్వానికి నిరసన తెలిపాయి.

ప్రథమ సోవియట్ పంచవర్ష ప్రణాళిక: దాని అనుభవాలు

సోవియట్ యూనియన్ త్వరలోనే 50 వ వార్షికోత్సవాన్ని జరుపుకొనబోతోంది. ఆ సందర్భంలో తొలి సోవియట్ పంచవర్ష ప్రణాళిక అనుభవాలను ఈ దిగువ ఇస్తున్నాము.

సోవియట్ చరిత్రలో 1933 ఒక ముఖ్యమైన సంవత్సరం. ఆ సంవత్సరమే తొలి సోవియట్ పంచవర్ష ప్రణాళిక అనుకున్న దానికంటె ముందుగా పూర్తి చేయబడింది. అందులో సాధింపబడిన విజయాలు కూడ సామాన్యమైనవి కావు. సోషలిస్టు ప్లానింగులో తొలి ప్రయోగం విజయవంతం అయింది.

అప్పటినుండీ సోవియట్ యూనియన్ తన ఆర్థిక పునర్నిర్మాణంలో ఒక నూతన పంథాను తొక్కింది. సోషలిజానికి పునాది చేయబడింది. దాని విజయంపై అధారపడిన కార్మికులు, కర్షకులు, మేధావులు అందరూ కూడా ఆనందించారు.

విప్లవానంతరం అప్పటివరకూ గడచిన 25 సంవత్సరాలలోనూ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థగానున్న దేశం ఒక పారిశ్రామిక వ్యవస్థగా మారింది. పెట్టుబడిదారీ భూతాలను పూర్తిగా నిర్మూలించి, దేశంలో సోషలిస్టు వ్యవస్థ ప్రధానమైన వ్యవస్థగా వెలసింది. 1932 నాటికి పారిశ్రామిక ఉత్పత్తి విప్లవానికి పూర్వం జారిస్టు రష్యాలోని ఉత్పత్తికి మూడురెట్లు ఎక్కువ అయింది, తొలి పంచవర్ష ప్రణాళిక ప్రథమ సంవత్సరంలోని ఉత్పత్తికంటె అదిరెట్టింపు ఎక్కువ అయింది.

అపూర్వ విజయాలు

అది అపూర్వ విజయాలు సాధించిన కాలం. మానవజాతి చరిత్రలో మొట్టమొదటి సారిగా శ్రామిక ప్రజలు అధికారంలోకి వచ్చారు. తమ శ్రేయస్సుకోసం ప్రభుత్వాధికారాన్ని వినియోగించుకున్నారు. అంతవరకూ ఉపయోగింపబడకుండా వున్న వనరులను ఉపయోగంలోకి తెచ్చారు. దాని ఫలితంగానే దూరప్రాచ్యపు అగ్నిపర్వతాలలో కాంసోమాల్‌స్క్ నగరం, బక్‌ఖాన్ స్టెప్పీలలో కారగాండ పట్టణం, ధృవప్రాంతమైన తండ్రా టూండ్రాలో విదినోగార్స్క్ మొదలైన పారిశ్రామిక నగరాలు త్రాక్టర్లను, మోటార్లను తయారుచేసే కర్మాగారాలు నిర్మింపబడ్డాయి. వేలకొలది ట్రాక్టర్లనుపయోగించి సోవియట్ ప్రజలు భూములను దున్ని వ్యవసాయాలు చేయనారంభించారు.

మొదటి సోవియట్ పంచవర్ష ప్రణాళికాలంలో దేశంలో మొత్తం 1500 కొత్త పారిశ్రామిక సంస్థలు నెలకొల్పబడి పని ఆరంభించాయి. హైటెక్ ముఖ్యమైన మాస్కో మోటారు పరిశ్రమ, ఖార్కోవ్ ట్రాక్టరు కర్మాగారం 1931 అక్టోబరులో ఉత్పత్తి నారంభించాయి. డ్నీపర్ జల విద్యుత్ కేంద్రం 1932 అక్టోబరులో పని అరంభించింది. ఆ లోపున దేశమంతా పంటగా చేయబడింది. 1 కోటి 30 లక్షల రైతుకుటుంబాలన్ని చేరి సమిష్టి వ్యవసాయ క్షేత్రాలుగా ఏర్పడ్డాయి, దేశంలోని వివిధ ఫ్యాక్టరీలలోనూ, కర్మాగారాలలోనూ పని చేయడం కోసం దాదాపు 1 లక్షమంది ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు తర్ఫీదు పొందారు. సోవియట్ విప్లవంతోపాటు ఒక నూతన సోవియట్ మేధావివర్గం కూడ ఉద్భవించింది.

తొలి సోవియట్ పంచవర్ష ప్రణాళిక సాధించిన విజయాల ప్రభావం ప్రపంచ మంతటిపైన పడింది, ప్రత్యేకించి పెట్టుబడిదారీ ప్రపంచంపై దాని ప్రభావం బాగా వుంది. ఎందుచేతనంటే అదే సమయంలో పెట్టుబడిదారీ వ్యవస్థలో పెద్ద ఆర్థిక సంక్షోభం వచ్చింది. 1932 లో పెట్టుబడిదారీ ప్రపంచంలో పారిశ్రామిక ఉత్పత్తి బాగా పడిపోయింది. యూరప్, అమెరికా దేశాలలో లక్షలాది మంది నిరుద్యోగులయ్యారు. ఆ తరువాత తమ గతి ఏమౌతుందోనన్నభయం వారిని పట్టుకుంది.

నిరాశావాదుల ఓటమి

ఇతర దేశాలనుండి అనేక కార్మిక ప్రతినిధివర్గాలు, సోవియట్ యూనియన్‌ను సందర్శించడానికి రాసాగాయి. వాటికంటె ఎక్కువగా, విదేశీ పత్రికా విలేకరులు ముఖ్యమైన పాత్రను నిర్వహించారు. విదేశీ సహాయం ఎంత మాత్రం లేకుండా, సోవియట్ యూనియన్‌లో ప్రజలు వీరోచితంగా సోషలిజానికి పునాదులను నిర్మించుకోడాన్ని వారు స్వయంగా చూశారు. తమ పత్రికలకు వారు పంపిన వార్తలు జాగ్రత్తతోకూడినవి. తమ యజమానులు కోరిన విధంగా వున్నవి. అయిన మాటనిజమే. కాని తమ కళ్ళముందు కనబడే యదార్థాలను వారు కాదనలేకపోయారు. అయినప్పటికీ కొన్ని సంవత్సరాలవరకూ వారు, సోషలిస్టు ప్లానింగులో జరిగిన తొలిప్రయోగ పరిణామాలకు వక్రభాష్యాలు చెబుతూనే వున్నారు. రాజకీయ విప్లవాన్ని చూసి భయపడే వీరు, సోషలిస్టు నిర్మాణంలో సాధింపబడే ఆర్థిక విజయాలను చూసి మరింత ఎక్కువ భయపడసాగారు. అయినా సోవియట్ ప్రజలు సాగించేకృషిని కళ్ళారా చూసిన ప్రఖ్యాత వ్యాఖ్యాతలు కొందరు రాసిన విషయాలు గమనార్హం.

ఉదాహరణకు చెకోస్లోవాక్ రచయిత జూలియస్ ఫ్యోచిక్ ఇలా వ్రాశారు. "సోవియట్ యూనియన్ పరిశ్రమ సాగించిన బ్రహ్మాండమైన కృషి నా మనస్సులో అలాగే నిలచిపోయింది. ఆ పరిశ్రమ అన్ని శాఖలలోనూ వారు ఉత్పత్తి పద్ధతులను ఎంతో మెరుగుపర్చారు. గ్రోజ్నీలోనూ, బకూలోనూ చమురు పరిశుద్ధి చేయడానికి వారవలంబించిన పద్ధతులు వర్ణనాతీతం

"అక్కడ పనిచేసే ఇంజనీర్లూ, నిపుణులూ ప్రపంచంలో ఇంకే ఇతర దేశాల నిపుణులకూ తీసిపోరు. నూనె పరిశ్రమలో నేను అనుభవంలేని వాడినేమీ కాదు. అయినప్పటికీ వారివద్ద నేను చాలా విషయాలు నేర్చుకున్నాను."

గని త్రవ్వకంలో నిపుణుడైన ఫ్రెంచి దేశస్థుడు చార్లెస్ ఇలా రాశారు: "సోవియట్ రష్యాలో ఉత్పత్తి అయిదేళ్ళలోపే పెరుగుతోంది. మిగతా ప్రపంచంలో ఉత్పత్తి పడిపోతోంది. ప్రతి రష్యన్ నగరంలోనూ నిర్మాణంలో కొత్తఉత్సాహం కనబడుతోంది. కార్మికులు రాత్రింబగళ్లు మూడేసి షిఫ్టులు హెచ్చుగా పనిచేస్తున్నారు.'

బ్రిటిష్ లేబర్‌పార్టీ నాయకులైన సిడ్నీ వెబ్ యిలా రాశారు. "ఆర్థిక దృష్టితోను, సాంస్కృతిక అభివృద్ధి దృష్ట్యాను చూస్తే సోవియట్ యూనియన్‌ను పారిశ్రామికమయం చేయడం ఒక్కటే మార్గం. అదే దేశాన్ని ముందుకు తీసుకుపోతోంది.

'ఆరు ప్రభుత్వపు పునాదులు, దానికి వెన్నెముకగా నున్న ధాన్యపు పన్ను పునాదులు పూర్తిగా నిర్మూలింపబడ్డాయి. బోల్షివిజం తన చారిత్రక కర్తవ్యాన్ని నెరవేర్చింది. రష్యాను విముక్తి కలిగించింది.

(మిగతా 6 వ కాలంలో)

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో చిచ్చుపెట్టే ట్రాట్స్కీవాద ధోరణులు

చైనా కమ్యూనిస్టు నాయకుల పిడివాదనల నుద్దేశించి ఉత్తర కొరియా కమ్యూనిస్టుపార్టీ పత్రిక నిశిత విమర్శ

ఉత్తర కొరియా కమ్యూనిస్టుపార్టీ అధికార పత్రిక "నొరొన్‌సిన్‌మున్" "వామపక్ష" అవకాశవాదుల విప్లవ వ్యతిరేక సిద్ధాంతాలను తూర్పారబట్టుతూ ప్రకటించిన వ్యాసభాగాలను ఇక్కడ ప్రకటిస్తున్నాము. ఈ వ్యాస భాగాలను టాస్ వార్తా సంస్థ జారీ చేసింది. ఈ వ్యాసం చదివిన ప్రతివారికి ఈనాడు చైనా నాయకుల చర్యలకు, ఆనాటి ట్రాటస్కీవాదుల చర్యలకు మధ్యగల సంబంధం స్పష్టంకాక మానదు. [—సం.]

పైయాంగ్‌యాంగ్, (టాస్)

"నొరొన్ సిన్‌మున్" పత్రికలో ట్రాట్స్కీయిజమ్‌పైన ఒక వ్యాసం ప్రచురితమైంది. "వామపక్ష అవకాశవాద వైఖరికి, విధానానికి మూలం, ప్రాతిపదిక "శాశ్వత విప్లవం" అన్నసిద్ధాంతమేనని ఆ వ్యాసంలో వక్కాణించారు,

ఒక దేశంలో సోషలిస్టు విప్లవం జయప్రదంకావడం, సోషలిజం నిర్మించడం సాధ్యంకాదనే విప్లవ వ్యతిరేక సిద్ధాంతాన్ని ట్రాట్స్కీయిజం ప్రచారం చేస్తుంది.

ఒక దేశంలో సోషలిస్టు విప్లవం జయప్రద మొనర్చడం సాధ్యమని లెనిన్ వాదించారు. మార్క్సిస్టు విప్లవ సిద్ధాంతా

వివిధ రాష్ట్రాల ముసాయిదా ప్రణాళికలు

అక్టోబరు మొదటివారం నుంచి 6 వారాలపాటు చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24

రాష్ట్రాల ముసాయిదా ప్రణాళికపై ప్రణాళికా రచనసంఘం, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధుల మధ్య 1966 అక్టోబరు మొదటి వారంలో, ఢిల్లీలో చర్చలు ప్రారంభమౌతాయి. ఈ చర్చలు నవంబరు మధ్య వరకు కొనసాగుతాయి. తమ ముసాయిదా ప్రణాళికను సమీక్షించటానికి ఓక్కొక్క రాష్ట్రానికి మూడురోజులు గడువిస్తారు.

రాష్ట్రాల చతుర్థ ప్రణాళికలు ఏ పద్ధతిలో రూపొందించవలసినదీ వివరిస్తూ ప్రణాళికా రచన సంఘం, రాష్ట్రాలకు సూచనలు లోగడే అందచేసింది.

ఒక్కొక్క రాష్ట్రం యొక్క చతుర్థ ప్రణాళిక పెట్టుబడి వ్యయం ఆ రాష్ట్రం తన స్వంత వనరులనుంచి సేకరించే మొత్తం, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ధన సహాయంతో సమానంగావుంటుంది. ప్రణాళికా సంఘం రూపొందించిన చతుర్థ ప్రణాళిక ముసాయిదాలో పేర్కొన్న కార్యక్రమాల వరుస క్రమాన్నిబట్టి రాష్ట్ర ప్రణాళికలను రూపొందించాలని లోగడే తెలియచేయబడింది.

రాష్ట్ర ప్రభుత్వాలు తమ తమ ప్రతిపాదనలను 5 భాగాలుగా వర్గీకరించి ప్రణాళికా రచన సంఘానికి నివేదిస్తాయి. ప్రణాళిక పెట్టుబడి వ్యయం, కొన్ని ఎంచుకున్న పద్దులకుగాను మొత్తాల పంపిణీ, ముసాయిదా ప్రణాళికలో చేర్చిన ప్రధాన పథకాల వివరాలూ, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే వివరణలలో ఉంటాయి. ముఖ్యంగా ఇరిగేషన్ ప్రాజెక్టులూ, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులూ వాటిలో చేరియుంటాయి.

ఉత్పత్తి, అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యాలు, రూ. 5 కోట్లు అంతకు మించిన వ్యయంగల ముఖ్యమైన ప్రాజెక్టులూ, వాటి వివరాలూకూడా అందులో చేర్చబడతాయి. రాష్ట్రాల ముసాయిదా ప్రణాళికలలోని ప్రతిపాదనలను వేరువేరు నిర్వహణ బృందాలు పరిశీలిస్తాయి. రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులూ, కేంద్ర మంత్రివర్గాల ప్రతినిధులూ, ప్రణాళికా రచన సంఘం ప్రతినిధులూ ఆ బృందాలలో సభ్యులుగా వుంటారు.

నర్సాపురం ప్రెస్ కార్మికులకు 15% జీతం హెచ్చింపు

నర్సాపురం, సెప్టెంబరు 24

పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం ప్రెస్ కార్మికులకు నూటికి 15 శాతం జీతం పెంచటానికి యజమానులు సమ్మతించారు.

పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురం ప్రెస్ కార్మికులు తమ జీతాలను నూటికి 25 శాతం పెంచాలనీ, శెలవుల్ని సక్రమంగా అమలు జరపాలనీ, బోనస్ ఇవ్వాలనీ, గత జూలై నెలలో డిమాండ్ చేశారు.

అనంతరం గత ఆగస్టునెలలో 4 రోజులు యజమానులు ప్రెస్‌లను లాకౌట్ చేయగా పాలకొల్లు లేబరు ఇన్‌స్పెక్టరు కలుగజేసుకొని ప్రెస్‌లను తెరిపించారు. వివాదాన్ని జిల్లా లేబరు ఆఫీసరు సమక్షంలో పరిష్కరించుకొనుటకు యజమానులూ, పనివారూ అంగీకరించారు, జిల్లా లేబరు ఆఫీసరు శ్రీ ఎమ్. నాగభూషణం 20 వ తేదీన నర్సాపురం వచ్చి యజమానుల్ని, పనివారిని సమావేశపర్చి మాట్లాడారు.

అనంతరం నూటికి 15 శాతం జీతాల పెంపుదలకూ, పద్దు ప్రకారం శెలవుల్ని అమలు ఒప్పుకుంటూ, లాకౌట్ జరిగిన 4 రోజులకి 2 రోజుల జీతం ఇచ్చుటకూ ఒప్పందానికి వచ్చి ఉభయులు ఒక పత్రంపై సంతకాలు చేశారు.

బహిరంగా యజమానులు పనివారికి బోనస్ ఇవ్వవలెనని లేబరుఆఫీసరుచెప్పారు. (వి. వి.)

విజయవాడ మండుల వ్యాపారోద్యోగ సంఘం

విజయవాడ, సెప్టెంబరు 24

ఈ నెల 15 వ తేదీన విజయవాడలోని మండుల వ్యాపారోద్యోగులు తమ సంఘాన్ని స్థాపించుకున్నారు. శ్రీవారణాసి బాలగంగాధర శర్మ అధ్యక్షులుగా, శ్రీ ఘడియారం హనుమంతరావు కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

తేలికరకం విమానాలకోసం పిస్టన్ ఇంజన్

హిందూస్థాన్ ఏయిరోనాటిక్స్ సంస్థచే రూపకల్పన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24

తేలికరకం విమానాలకుపయోగించుకునేందుకు పిస్టన్ ఇంజన్‌ను, హిందూస్థాన్ ఏయిరోనాటిక్స్ సంస్థ బెంగుళూరు విభాగంవారు రూపకల్పన చేశారు. ఈ పోర్డ్‌షార్ ఇంజన్‌లో నాలుగు సిలెండర్‌లు ఉంటాయి.

బెంగుళూరులోని భారతీయ విజ్ఞానశాస్త్ర పరిషత్తులో ఈ కొత్తరకం ఇంజన్‌ను పరీక్షించి చూచారు. ఈ ఇంజన్‌ను అమర్చిన విమానాన్ని మొత్తం 60 గంటలసేపు ఎగరవేసి ఇంజన్ ఎలా పనిచేసేదీ వివరంగా పరిశీలించి తెలుసుకున్నారు. ఈ పరీక్షలన్నిటికి నిలబడి కొత్త ఇంజన్ నమ్మకంగా పని చేయుటకానికి తగినదేనని రూఢి అయినది. ఇక వీటిని కర్మాగారంలో తయారు చేయడానికిగాను రక్షణ మంత్రిత్వ శాఖనుంచీ, పౌర విమానయాన శాఖనుంచీ నమూనా సర్టిఫికెట్‌కూడా పొందారు.

ఏవో కొన్ని భాగాలు మినహా ఈ ఇంజన్‌లో ఉపయోగించే విడిభాగాలన్నిటినీ, ఇక్కడ దేశంలో లభ్యమయ్యే ముడి పదార్థాలతో హిందూస్థాన్ ఎయిరోనాటిక్స్ సంస్థలోనే తయారుచేశారు.

ఈ సంస్థవారు తయారుచేస్తున్న పుష్పర్ రకం విమానాలకు ఇప్పటికీ దిగుమతి చేసుకుంటూవున్న ఇంజన్‌లను అమరుస్తూవున్నదల్లా, ఇకనుంచి ఈకొత్త పిస్టన్ ఇంజన్‌ను ఉపయోగించేందుకు వీలౌతుంది. దేశానికవసరమైన రకరకాల సామగ్రి, సరంజామాను ఇక్కడి దేశంలోనే రూపకల్పన చేసి తయారుచేసుకునేందుకు జరుగుతున్న కృషిలో, ఇప్పుడీ ఇంజన్ తయారీ ఒక మైలురాయిగా చెప్పుకోవచ్చు.

తీరంలో కొత్తగా 8 లైట్ హౌస్‌లు

కేంద్ర సలహా సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24

దేశంలో తీరంవెంబడి సుమారు 1,58,00,000 రూపాయల ఖర్చుతో 8 చోట్ల కొత్తగా లైట్‌హౌస్‌లను (దీపస్తంభాలను) ఏర్పాటు చేయాలని, లైట్‌హౌస్‌ల సంగతి చూసే కేంద్ర సలహా సంఘం ఇక్కడ సమావేశమైనపుడు సిఫార్సు చేసింది. కేంద్ర ప్రభుత్వంలో రవాణా నౌకాయాన శాఖ కార్యదర్శి డాక్టర్ నాగేంద్రసింగ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

లక్కదీవులలో ఒకటి, మినికాయ్, అమిన్‌దివీ దీవులలో ఒక్కొక్కటే, మొత్తం మూడు దీపస్తంభాలు కొత్తగా ఏర్పాటౌతాయి. మనదేశంలో దక్షిణాదిన ఉన్న దీవులనుంచి, అటు ఆఫ్రికాకూ, ఇటు పేర్షియన్ సింధుశాఖ ప్రాంతానికీ, రాకపోకలు సాగించే ఓడలకు, ఈ దీపస్తంభాల సహాయంతగా నిలుస్తాయి.

కొంచే సింధుశాఖలో కనాయ్ సముద్ర మార్గం దగ్గర ఒక కొత్త దీపస్తంభాన్ని నిర్మిస్తారు. అహమా అనేచోట ఇప్పుడున్న పాత దీపస్తంభానికి బదులు, ఆధునిక పద్ధతిని లైట్‌హౌస్ ఒకటి ఏర్పాటుపుతుంది.

పుదుచ్చేరిలో 1836 వ సంవత్సరంలో నిర్మాణమైన దీపస్తంభానికిబదులు కొత్తగా ఒకటి ఏర్పాటుచేస్తారు. తూత్తుకుడి దగ్గర కూడా 1945 లో నిర్మించిన దీపస్తంభం బదులు సరికొత్తరకం లైట్‌హౌస్ ఏర్పాటౌతుంది.

మొత్తం దేశపు తీరంవెంబడి ప్రాంతాలలో సముద్రయానానికి మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు గాను నాల్గవ ప్రణాళికలో 7 కోట్ల రూపాయల తేటాయించారు.

మైసూరు, మహారాష్ట్ర ముఖ్యమంత్రుల మధ్య ఒప్పందం కుదరని స్థితి

పరిశీలనాంశాలపై

ఎర్నాకులం, సెప్టెంబరు 23

మైసూర్ - మహారాష్ట్ర సరిహద్దును పరిష్కరించడానికి, ఏర్పాటు చేయబడనున్న సంఘం పరిశీలనాంశాలపై ఉభయ రాష్ట్రాల ముఖ్య మంత్రులు, శ్రీ వి. పి. నాయక్, శ్రీ నిజలింగప్ప ఒక ఒప్పందానికి రాలేకపోయారు.

శ్రీ నాయక్‌తో 40 నిముషాలసేపు చర్చలు జరిపినఅనంతరం, శ్రీ నిజలింగప్ప, పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ తాము ఒప్పందానికి రాలేకపోయామని చెప్పారు.

ఈ సమావేశానికి మైసూరు అర్థికమంత్రి శ్రీ రామకృష్ణహెగ్డే కూడా హాజరయ్యారు. మళ్ళీ రేపు సమావేశం జరగవచ్చునని ఒక వర్గంవారు చెబుతున్నారు. తమ సంభాషణల గురించి రేపు కామరాజుకు తెలియచేస్తారని భావించబడుతున్నది.

ఉభయ ముఖ్యమంత్రులు ఈ విషయంపై చర్చలు జరపడం ఇదే మొదటిసారి.

శ్రీ నిజలింగప్ప యిలా అన్నారు:

పరిశీలనాంశాలపై మేము ఒప్పందానికి రాలేకపోయాము. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో కమిటీ ముందు చర్చలు తేలకోవాలి. మేము ఒప్పందానికి రాలేకపోయామని రామచారుకు చెబుతాను."

వచ్చే సాధారణ ఎన్నికలు లోపల పరిష్కారంఅయ్యే అవకాశమైనాకూడా అని పి. టి. ఐ. విలేకరి ప్రశ్నించగా ఆయన "ఎందుకు మనలోగాని, మరెవరు గాని తులువెత్తలేము" అని నాయక్ చెప్పారు.

పరస్పర అభిప్రాయ వెల్లడివల్లలాభంలేదట

అధికారుల సమావేశంపై పాకిస్తాన్ వైఖరి

రావల్పిండి, సెప్టెంబరు 22

ఉభయదేశాలమధ్య అధికార స్థాయి సమావేశం జరపడానికి పుద్దేశించి, ఐదుమాసాల నుండి కొనసాగించే ఉత్తరప్రత్యుత్తరాలవల్ల లాభంలేదని తాను అనుకుంటున్నట్లు, భారత దేశానికి, పాకిస్తాన్ తెలియచేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది. ఇక్కడ మార్చిలో జరిగిన సంప్రదాయ స్థాయి సమావేశం. తర్వాత మళ్ళీ సంప్రదాయ స్థాయి సమావేశం జరుపడానికి గత మే నుండి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఇస్లామాబాద్‌లో వున్న విదేశాంగ కార్యాలయానికి, పాకిస్తాన్‌లో వున్న భారత హైకమిషనర్‌సుపిలిచారనీ, కాశ్మీరుసమస్యపై తన మౌలిక వైఖరిని మార్చుకోనివిధంగా, సెప్టెంబరు 1 న భారతదేశం యిచ్చిన పత్రంలోవున్నట్లు పాకిస్తాన్ చెప్పినట్లు, యీ వర్గాలద్వారా తెలుస్తున్నది. కాశ్మీరు, భారత దేశంలో అంతర్భాగమన్న భారతదేశ వైఖరి తాజాగా జరిగే సంభాషణలకు ప్రతిబంధకం అంటూగూడా ఆయనకు చెప్పారని తెలుస్తున్నది.

బ్యాంకుల జాతీయ కరణవల్ల ఉపద్రవం తప్పదట

ప్రముఖ బ్యాంకు యజమాని శ్రీ పాయ్ సిద్ధాంతం

పట్నా, సెప్టెంబరు 22

బ్యాంకులను జాతీయం చేస్తే ఉపద్రవకరమైన పరిణామాలు, కలుగుతాయంటూ, ప్రముఖ విద్యావేత్త బ్యాంకర్ అయిన, డా॥ టి. యం. వి. పాయ్ తన అమూల్యమైనఅభిప్రాయాన్ని వెల్లడించారు. శ్రీపాయ్‌కి పద్మశ్రీ బిరుదును గూడా యిచ్చారు. ఈ సందర్భంగా యేర్పాటుచేయబడిన సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన బ్యాంకు పరిశ్రమ అరవైతేలోని, బొటనవ్రేలు వంటిదని అన్నారు.

ప్రభుత్వంచూపుడువ్రేలువంటిదనీ, పరిశ్రమ వ్యాపారంమధ్య వ్రేలువంటిదనీ, మూడవ వ్రేలు పెట్టుబడిదారువంటిదనీ, చిటికెనవ్రేలుచిన్న మానవుడు వంటిదనీ, బొటనవ్రేలు అయిన బ్యాంక్ పరిశ్రమ లేకపోతే యేమని చేయలేమని ఆయన సిద్ధాంతీకరించారు.

5000 సంవత్సరాల అనంతరం "తెల్ల"జాతి వుండదా?

మానవుల్లో జాత్యహంకారాలను రద్దు చేయడానికి "రంగు భేదాలను" తొలగించడానికి జరుగుతున్న ప్రయత్నాలను చూసి సంతోషించేవారు ఒక ఆసక్తిదాయకమైన విషయాన్ని గుర్తించాలి.

ప్రఖ్యాత జీవశాస్త్రవేత్త డి. నైట్, 5000 సంవత్సరాల అనంతరం భూమండలం మీది నుండి "తెల్లజాతి" అంతరించిపోతుందని జోస్యం చెబుతున్నారు.

"మొరోదయా గ్యాల్రియా" అనే పత్రిక యీ ఆసక్తిదాయకమైన విషయాన్ని ప్రకటిస్తూ, క్రోమోజోమ్స్‌లో వచ్చే పరిణామాల పలితంగా, చర్మాల రంగులుకూడా మార్పు చెందుతాయనీ, ఇప్పుడు యూరపు, అమెరికా, తదితర ఖండాల్లోవున్న తెల్లజాతి వారందరి రంగూ నల్లగా మారిపోతుందనీ డి. నైట్ జోస్యం చెప్పినట్లు తెలియజేసింది. (టాస్)

నర్సాపురం ప్రజలను పీడిస్తున్న కల్తీ, అధిక ధరలు

నర్సాపురం, సెప్టెంబరు 24

పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురంలో ప్రతి వస్తువు ధర మండిపోతున్నది. ఏ పూట కాపూట కొనుక్కొని తినే పేద ప్రజల స్థితి దుర్భరంగా వున్నది. పనిపాటులు సరిగా లేని రోజుల్లో ప్రతి పేదకుటుంబం వారంలో 2-3 పూటలు పస్తులతో గడుపుతున్నది.

ఎక్కువ ఖరీదు పెట్టి కొనుక్కొని తినే వస్తువులైన కల్తీలేనిదే దొరుకుటలేదు. అముదం రబ్బా 45/-లు వాలాజీ నూనె రబ్బా 85/-లు కాగా అముదం నూనెలో కలపబడుచూవున్నది. కొబ్బరి నూనెలో వైట్ ఆయిలు" కలుస్తున్నది, "పీనట్‌ఆల్" అనే ఒక రకమైన పప్పు దినుసులలో కలుపబడుతూవున్నది. దీనివలన 6 నెలల్లో ఉబ్బస వ్యాధి వచ్చే ప్రమాదం వున్నదట.

ధరల నిరోధానికి, కల్తీ నిరోధానికి ప్రభుత్వం గట్టిదర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతూయున్నారు. (వి. వి.)

మేళ్ళవాగు-రేమిడిచర్ల రోడ్డు దుస్థితి:

కంట్రాక్టర్ బిల్లు తీసికొన్న రెండ్రోజులకే కూలిన వంతెనలు

వినుకొండ, సెప్టెంబరు 24

గుంటూరుజిల్లా వినుకొండతాలూకాలోమేళ్ళవాగునుండిరేమిడిచర్లకు దాదాపు 8 మైళ్లున్న రోడ్డు, 4 వంతెనలు కలిపి మొత్తం [illegible] రు 40,000 లకు కంట్రాక్టు తీసుకొని కట్టించారు. తదుపరి 10 రోజులక్రితం వానలుకురిశాయి ఇంతలో కంట్రాక్టరు బిల్లు మార్చుకున్నాడు. తర్వాత రెండు రోజులకే. రోడ్డు కొట్టుకొనిపోయి వంతెనలు కూలిపోయాయి. ప్రస్తుతం బండ్లు నడచుటకు వీలులేకుండా వున్నది.

ఇదివరకు పక్కన పోయే బండ్ల బాట కూడ కంట్రాక్టర్లు మట్టి త్రవ్వి గోతులు తీసి నందున రాకపోకలకు ఆటంకముగానున్నది.

దీనిని ఈ పూట సమితి అధ్యక్షుని అధ్వర్యాన, గుమ్మనంపాడు అధ్యక్షుని పేరుతో పద్దెంగుంట అధ్యక్షుని (సమితి ఉపాధ్యక్షుడు) చేత ఈ పని నిర్వహించినట్లూ, వీరు డబ్బు కాజేసినట్లూ ప్రజలు అనుకొనుచున్నారు. (వి. వి.)

కావలి రైల్వే అధికారుల అక్రమం

కావలి, సెప్టెంబరు 24

నెల్లూరుజిల్లా కావలి తాలూకా విద్రగుంటలో రైల్వేవర్క్సు ఇన్‌స్పెక్టర్ ఆఫీసులో నున్న ఇంజనీరింగు డిపార్టుమెంటులో రైల్వే ఉద్యోగస్థుల బిడ్డలు, యితరులు, పలువిధములైన కార్మిక ఉద్యోగస్థులుగా పనిచేయుచున్నారు. విజయవాడ డివిజనలు ఇంజనీరుకు ఏ. యస్. సి. జాబితాకుకూడ సీనియారిటీగా తయారుజేసి వంపినారు, అది అంగీకారం పొందినది. శాశ్వత ఖాళీలు ఏర్పడినప్పుడు సర్వీసు అధికంగా నున్నవారికి వ్రత్యేక ప్రాముఖ్యత నిచ్చుట జరుగుచున్న అనవాయితీ. ఈ విధముగానుండగా ఇంజనీరింగు డిపార్టుమెంటులో శాశ్వత ఖాళీలు ఏర్పడినవి. యెక్కువ సంవత్సరములు సర్వీసు, అనుభవముగల్గియున్న ఎ. ఎల్. సి. జాబితాలో అగ్రస్థానములో నుంటున్నవారికి ఖాళీలు ఏర్పడినప్పుడు యివ్వక, ఆ జాబితాలో తక్కువ స్థానము గల్గినటువంటి వారిని శాశ్వతమైన ఖాళీలకు నియమించుచున్నారు. ఈ అన్యాయములగురించి అసిస్టెంటు ఇంజనీరు (ఇంజనీరింగు డిపార్టుమెంటు) కు కార్మికులు తెలియ జేసినప్పటికి ఏలాంటి చర్య గైకొనలేదు, అలాగే డివిజనలు సూపరింటెండెంటు, సదరన్‌రైల్వే (విజయవాడ), డివిజనలు ఇంజనీరు (విజయవాడ), లేబరుఇన్‌స్పెక్టరు (సెంట్రల్ గూడూరు)లకు తెల్పి కొన్ని ఎలాంటి చర్య గైకొనబడలేదు. ఇదిడిపార్టుమెంటు రూల్సుకు వ్యతిరేకం; తీవ్రమైన అన్యాయమైన విషయం.

మరొకప్రక్క బి. ఓ. డబ్లు ఆఫీసులో గుమాస్తాగానున్న శ్రీ పి. నరహరి, పి.డబ్లు ఇన్‌స్పెక్టర్ ఆఫీసులో గుమాస్తాగా వున్న శ్రీ తంగవేలు చేయదర్యాప్తు యింతంత కాదు. కార్మికులచే తమ యిండ్లవద్ద పనులు చేయించుకోవడం, మరొక ప్రక్క తమ స్నేహితుల యిండ్లలో శుభకార్యాలు అయినప్పుడు కార్మికులను వారి యిండ్లవద్ద పనులకు పంపించుట పరిపాటిగా జరుగుచున్నది.

పనులలో పెట్టుకొనేందుకు వివిధరకాల కాంట్రాక్టర్‌పై అధికారుల నుండి వచ్చినప్పుడు వీరు ముందు తమ ఇండ్లవద్ద పనులు చేయువారిని పెట్టి, ఆపని యితరులను పెట్టుతున్నారు. వీరి యిష్టమొచ్చినట్లు సుమారు రెండు మాసాలనుండి కార్మికులవద్ద మామూళ్ళు గుంజుతున్నారని కార్మికులలో అలజడి, ఆందోళనగా నున్నది. (వి. వి.)

స్వర్ణకార నాయకులకు సూర్యాపేటలో సన్మానం

సూర్యాపేట, సెప్టెంబరు 24

సూర్యాపేటపట్టణంలో నల్లగొండజిల్లా స్వర్ణకారసంఘ ఆధ్వర్యమున శ్రీ వెలిచెర్ల విశ్వనాథాచారి, శ్రీ రామయ్యవర్మ, శ్రీ యస్. వీరాచారిగారలను పూలమాలలర్పణలనుజేసి పురవీధులగుండా మంగళవాద్యములతో శ్రీ ఇసుగుర్తి అప్పయ్య నాయకత్వాన ఊరేగింపు జరిపారు. అనంతరం స్థానిక గాంధీపార్కులో శ్రీ యస్. పాండురంగాచారి అధ్యక్షతన జరిగిన గొప్ప బహిరంగ సన్మానసభలో వారు ప్రసంగించారు. సర్వోదయ నాయకులు శ్రీ కా.నా. కూడ మాట్లాడారు.

సూర్యాపేటలో మొదటి నిరాహారదీక్షలో పాల్గొన్న పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ నీలా విశ్వనాథం, మొదటి పికెటింగ్‌లో నాయకత్వం వహించిన శ్రీ కా.నా. గారికి జిల్లాసంఘ కార్యదర్శి శ్రీ బి. సింగరాచారి కృతజ్ఞత తెలిపారు. (వి.వి.)

స్వర్ణకారనాయకునిసన్మానం

విజయవాడ, సెప్టెంబరు 24

అఖిలభారతీయ స్వర్ణకార సంఘ కౌన్సిల్ సభ్యులు కృష్ణాజిల్లా స్వర్ణకార సమ్మేళన్ అధ్యక్షులు శ్రీ చోడవరపు రామచారియులు గారికి విజయవాడ విశ్వకర్మ యువజన సంఘంవారు యువకవిరాజ పిల్లా వెంకట రత్నకవి అధ్యక్షతను సన్మానం జరిపారు.

శ్రీ శంకరాచారి, శ్రీ ఎస్.ఎస్.శేఖర్, శ్రీ దేవుళ్ళాచారి, శ్రీ కారూరి సత్యం, శ్రీయుత మళ్ళ పూజారాచార్యులుప్రభృతులుప్రసంగించిన తర్వాత, సూరకవర్తులు ఒకూరారంచారు.

కడప మున్సిపల్ స్పెషలాఫీసర్ వద్దకు టీచర్ల రాయబారం

కడప, సెప్టెంబరు 24

కడప మునిసిపల్ స్పెష లాఫీసరు వద్దకు శ్రీ వి. విజయరామరాజు ఎం. ఎల్. సి. జిల్లా ఉపాధ్యాయసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగమని, మునిసిపల్ ఎలిమెంటరీ టీచర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ యం. పార్థసారథిలు 21 వ తేదీన రాయబారంవెళ్ళి, ఉపాధ్యాయుల కొన్నిసమస్యలు చర్చించారు.

(1) స్పెషల్ క్యాజువల్‌లీవు వాడుకోవడానికి ఉత్తరువులు, (2) 5 మంది ప్రాథమికోపాధ్యాయుల ప్రొబేషన్‌డిక్లరేషను, (3) 6 మంది టీచర్లకు యింక్రిమెంటు, (4) స్కూళ్ళకు వర్షాలవలన, బోధనోపకరణముల నష్టము, (5) పాఠశాలలకు స్వంత భవనములు, (6) ఆరవవార్డు స్కూలు విద్యార్థులకు అడిషనల్‌రెంటు (7) 19వ వార్డు స్కూలు భవన ఆపాయస్థితి, (8) పి. ఎఫ్. అకౌంట్లు నందాదారులకు మొత్తమును ప్రతి సంవత్సరము ఏప్రిల్‌లోగా తెలియజేయుట. మొదలగునవి వారి చర్చాంశాలలో వున్నవి.

మధ్యాహ్న భోజన కార్యక్రమ నిర్వహణకై పంటపొర్లిలు ప్రతిపాదనలకు నష్టములు చేసినందుకు రాయబారవర్గ సభ్యులు తమ హర్షాన్ని వెలిబుచ్చారు. ఇదిగాక హయ్యర్‌గ్రేడ్, సెకండరీగ్రేడ్ పేకెన్సీలలో టీచర్లను నియమించుటకు అనుసరించిన సెలెక్షన్ విధానము నిష్పక్షపాత వైఖరికి సభ్యులు స్పెషలాఫీసరును అభినందించారు. సమస్యలన్నీ యింతకుముందే పరిష్కారమై ఉత్తరువులు పైపులోనున్నవనీ, భవనములు నిర్మించుటకు తక్షణమే టౌన్ ప్లానింగ్ ఆఫీసరును పిలిపించి ప్లానులు తయారుచేసి శీఘ్రంగా గాండ్లపేటి స్కూలుకు, భవననిర్మాణమునకు పూనుకొంటామని ఆఫీసరుచెప్పారు. బోధనోపకరణముల నష్టంవిషయంపెంటనే వెంకట్రామా కంపెనీ మేనేజరుకు కబురు పంపించి కావలసినవాటికి వెంటనే తత్త్వరులు సిద్ధం చేయమని గుమాస్తాను ఆదేశించారు. ప్రమాదావస్థలో నున్న 19 వ వార్డు పాఠశాల విషయము వెంటనే ఇంజనీయరును తనిఖీచేసి తక్షణం రిపేరీలు చేయాలని ఆదేశించారు.

గుంటూరుజిల్లా పి. ఎస్. పి. తీర్మానం

విజయవాడ, సెప్టెంబరు 22

రంగులు, నూలు ధరలు పెరిగినందున, ఆ భారాన్ని తగ్గించుకొనేందుకు షూస్టర్ వీవర్లు పనివారి కూలిని తగ్గించుటవల్ల అనేక చేనేత పనివారి కుటుంబాలు బ్రతకలేక కటకట పడవలసి వస్తున్నదని. ఈ విషయంలో ప్రభుత్వం వారు తగిన చర్య తీసుకోనిచో ప్రజాసోషలిస్టుపార్టీ ఆందోళనకు పూనుకోనున్నదని హెచ్చరిస్తూ విజయవాడలో సమావేశమైన గుంటూరుజిల్లా ప్రజా సోషలిస్టు కార్యకర్తల సమావేశం తీర్మానించింది. శ్రీ గంజి సుబ్బారావు అధ్యక్షత వహించారు.

ఐదున్నర కోట్ల మంది నివసించేందుకు ఒకే భవనం

బడుగోట్లు యాభై అక్షరమంది నివసించడానికి వీలైన ఒక భవనానికి మిఖైల్ డ్రుజ్జోవ్ అనే మాస్కో ఇంజనీరు డిజైను తయారుచేశాడు.

ఇప్పటి నగరాలు విస్తరించిపోతున్న వాన్నిబట్టి చూస్తే వర్షపు నీరు చేరకుండా చర్యలు తీసుకోవడానికి భూమి విస్తీర్ణం తగ్గిపోవచ్చునని ప్రవీణులు అభిప్రాయపడుతున్నారు. అందువల్ల తక్కువ స్థలంలో ఎక్కువమందికి వసతి కల్పించడానికి 500 లేదా అంతకంటే యెక్కువ అంతస్తులగల ఆకాశహర్మ్యాలు నిర్మించుటకు తక్షణమే టౌన్ ప్లానింగ్ ఆఫీసరును పిలిపించి ప్లానులు తయారుచేసి శీఘ్రంగా గాండ్లపేటి స్కూలుకు, భవననిర్మాణమునకు పూనుకొంటామని ఆఫీసరుచెప్పాడు. బోధనోపకరణముల నష్టంవిషయంపెంటనే వెంకట్రామా కంపెనీ మేనేజరుకు కబురు పంపించి కావలసినవాటికి వెంటనే తత్త్వరులు సిద్ధం చేయమని గుమాస్తాను ఆదేశించారు. ప్రమాదావస్థలో నున్న 19 వ వార్డు పాఠశాల విషయము వెంటనే ఇంజనీయరును తనిఖీచేసి తక్షణం రిపేరీలు చేయాలని ఆదేశించారు.

గుంటూరుజిల్లా పి. ఎస్. పి. తీర్మానం

విజయవాడ, సెప్టెంబరు 22

రంగులు, నూలు ధరలు పెరిగినందున, ఆ భారాన్ని తగ్గించుకొనేందుకు షూస్టర్ వీవర్లు పనివారి కూలిని తగ్గించుటవల్ల అనేక చేనేత పనివారి కుటుంబాలు బ్రతకలేక కటకట పడవలసి వస్తున్నదని. ఈ విషయంలో ప్రభుత్వం వారు తగిన చర్య తీసుకోనిచో ప్రజాసోషలిస్టుపార్టీ ఆందోళనకు పూనుకోనున్నదని హెచ్చరిస్తూ విజయవాడలో సమావేశమైన గుంటూరుజిల్లా ప్రజా సోషలిస్టు కార్యకర్తల సమావేశం తీర్మానించింది. శ్రీ గంజి సుబ్బారావు అధ్యక్షత వహించారు.

పోలవరంలో వరద బాధితులకు బియ్యం పంపకం

పోలవరం, సెప్టెంబరు 23

పశ్చిమ గోదావరి జిల్లా, పోలవరం పట్టణంలో గోదావరి వరదముంపుకు గురైన ప్రజలకు ఆర్. డి. ఓ శ్రీ పి. అప్పన్న నాయకత్వమున తహశీలుదారు శ్రీ పార్థసారథి, ఎ. జి. పి. ఓ శ్రీ వి. రామమూర్తి,వారిచేయబడ్డారు. బి.డి.ఓ., వారి సమితి సిబ్బంది, సమితి అధ్యక్షులు శ్రీ విశ్వనాథరెడ్డి, సమితి ఉపాధ్యక్షులు శ్రీ వి. నారాయణ సహకారంతో మూలు చేసిన 12 బస్తాల బియ్యమును పోలవరంలోను, ఏజన్సీ ప్రాంతపు గ్రామాలయిన కొరుటూరువరకు ప్రయాణముచేసి నకు 1 కిలో మొదలు 1½ కిలోవరకు పంచినారు. వరదకు గురైన యిండ్లకు ఉచిత ధనసహాయము గురించి రిపోర్టు త్వరగా ప్రాయించ పంపినదిగా తమ సిబ్బందికి ఆర్. డి. ఓ. ఆదేశించారు. అదే విధముగా స్థానికంగా అన్ని శాఖల అధికారులు రెండవతో రెండు రోజులలో పూర్తిచేశారు. వరద రోజులలో యింట్లు వదలిన ప్రజల ఆస్తుల రక్షణకు స్థానిక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. సుబ్బారావు, వారి సిబ్బంది ఏర్పాట్లు చేసినారు. ఇకముందు వరదకు గురయ్యేవున్న ప్రాంత ప్రజలకు శాశ్వతరక్షణ ఏర్పాట్లు గురించి ప్రభుత్వముతో సంప్రదించి చూస్తానని ఆర్. డి. ఓ. చెప్పినాడు. ఈ సహాయ కార్యక్రమంలో స్థానిక కమ్యూనిస్టుపార్టీ సభ్యులు, వంపాయతీరోడ్డు సభ్యులు సహకరించారు.

9-7-1966 తేదీన ఆర్. డి. ఓ. స్వయముగా లాంచిపై బయలుదేరి కొరుటూరువరకు గల గ్రామాలు పరిశీలించారు. వరద నష్టమును గురించి స్థానిక గ్రామాధికారులు తమకు తెండురోజులలో తెలియజేయవలసి నదిగా కోరినారు. ఈ విషయం రేపు ఏలూరులోగల మా వారితో సంప్రతించి రేపటిరోజు రాత్రికి ఖాళీచేసి యిచ్చేయేర్పాట్లు చేస్తానని చెప్పినాను. తర్వాత మా అధ్యర్థనపై ఆర్. డి. ఓ. హాలులో కొంత సేపు గడిపినారు అని, తెలిసినారు. (వి.వి.)

డెల్టా టెక్నిక్సు యజమాని కార్మిక, చట్టవ్యతిరేక చర్యలు

బందరు, సెప్టెంబరు 24

డెల్టా టెక్నిక్సు పరిశ్రమ యజమాని శ్రీ ఆర్. డి. ఎల్, నరసింహమూర్తి నిరంకుశత్వంగా ప్రవర్తిస్తూ కార్మికుల జీవితాలతోనే చెలగాటం ఆడుచున్నారు. ఈ పరిశ్రమలో కాలేజీలకు, హైస్కూళ్ళకు కావలసిన సైంటిఫిక్ పరికరములు, లేబరేటరీ సామగ్రి తయారగుచున్నవి. పరిశ్రమ యజమాని 23-6-66 తేదీ నుండి 45 రోజులు మొత్తం 21 మంది కార్మికులనూ 'లే ఆఫ్' చేసినట్లు ప్రకటించి నష్టపరిహారంకూడా యివ్వ నిరాకరించినాడు. 12-8-66 తేదీనుండి 'లేఆఫ్' రద్దుచేసికొనినాడు. లేబర్ ఆఫీసరు సమక్షంలో 21-8-66 తేదీని కార్మికసంఘంతో ఒప్పందం చేసుకున్నాడు. దానిప్రకారం కార్మికులందర్నీ లేఆఫ్ చేసిన 45 రోజులూ సగంజీతం పరిహారంగా ఇచ్చేందుకూ, మరొకసగంజీతం ఎడ్వాన్సుగాఇచ్చునట్లూ కార్మికులకుగట్టించి అదు సమానవాయిదాలలో నెలజీతములలో తిరిగి రాబట్టుకొనేందుకు ఒప్పుకొన్నాడు. ఈ అడ్వాన్సు సొమ్ము 8-7-66 తేదీని కార్మికులకు యిచ్చినారు. అడ్వాన్సు యిచ్చిన 24 గంటలలోగా కంపెనీ మూడు సంవత్సరాల నుండీ నష్టంతో నడుస్తోందనీ నుండి పాడుత

రేడియో

మంగళవారం సెప్టెంబరు 27
శక 1888 ★ ఆశ్వయుజ 5

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని; 6.40 అం. వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 బజారు రేటులు 7.00 తె. వా; 7.15 వేణువు; 7.45 సంగీత శిక్షణ- జానియర్లకు; 8.00 అం. వా; 8.15 హిం. వా; 8.30 టి. ఆర్. సుబ్రహ్మణ్యం; 9.00 సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలకు; 12.05 టి. ఆర్. సుబ్రహ్మణ్యం; 12.30 కార్మికులకు; 1.00 వనితా వాణి; 1.30 అం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలితసంగీతం; 6.00 అం. వా; 6.05 వాద్య బృందం; 6.15 ప్రాం. వా: 6.25 ముఖ్యప్రకటనలు; 6.30 పంట సీమలు; 7.00 తె. వా; 7.15 దీక్ష; 7.30 హై. రిలే; 7.45 చిత్ర తరంగిణి; 8.00 ఉత్తరాలకు జవాబులు; 8.15 స్వదేశీ ఉద్యమం - ప్రసంగం; 8.30 రేడియో న్యూస్ రీల్; 8.45 క్లారినెట్; 9.00 అం. వా; 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతం; 9.30 హరికథ - అంగద రాయబారము; 10.30 అం. వా; 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని; 6.40 అం. వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 వాద్యగోష్ఠి; 7.00 తె. వా; 7.15 ఏ. రిలే; 7.45 సుగం సంగీత్; 8.00 అం.వా; 8.15 హిం. వా; 8.30 విజయవాడ వలె; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలకు; 12.05 ప్రసార సమాప్తి.

12.30 కార్మికులకు; 1.00 వనితావాణి; 1.30 అం. వా; 1.40 చిత్రపటే; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన; 2.10 ఉ. వా; 2.20 హసన్ మొహమ్మద్; 2.30 ఉన్నతపాఠశాలకు; 2.50 ప్రసారసమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 విజయవాడ వలె; 6.00 అం. వా; 6.05 ప్రాం. వా - ఉర్దూ; (హైద్రాబాద్, కడపలు మాత్రమే) 6.15 ప్రాం. వా; 6.25 ముఖ్యప్రకటనలు; 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి; 7.00 తె. వా; 7.15 దీక్ష; 7.30 రేడియో వార్తా వాహిని; 7.45 స్వాతంత్ర్య వృత్తులు - సంఘ సేవ - రాజకీయ వేత్త - ప్రసంగం; 7.55 విరామ సంగీతం; 8.00 మీరు కోరిన పాటలు; 8.30 రేడియోన్యూస్ రీల్; 8.40 వాద్యగోష్ఠి; 9.00 అం. వా; 9.15 ఉ. వా; 9.30 విజయవాడ వలె; 10.30 అం. వా; 10.35 హిం. వా; 10.40 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో సై.)
సాయంత్రం 5.30 నుండి రా॥ 10.40 వరకు శనివారములు మాత్రము
(సా॥ 5.30 నుండి రాత్రి 11.10 వరకు)

విశాఖపట్నం

322.5 మీ. (930 కిలో సై.)
సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళ గానం; 7.00 తె. వా; (193.5 మీటర్లపై గూడా) 7.15 అంజలీ గీతం; 7.30 సంగీతామృతం; 8.00 అం. వా; 8.15 సమాప్తి.

మధ్యాహ్నము: 11.55 ప్రాంతీయ తెయిదిగళ్; 1.00 పాశ్చాత్యసంగీతం; 1.30 అం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

(5.30నుండి6.40వరకు 60.98 మీ.పైగూడ;

సాయంత్రం: 5.30 పాశ్చాత్య సంగీతం 6.00 అం.వా; 6.05 ప్రాంతీయ తెయిదిగళ్; 6.20 స్థానిక ప్రకటనలు - వాణిజ్యవార్తలు- కార్యక్రమ వివరణ; 6.40 మీరు; 7.00 తె. వా; (193.5 మీటర్లపై గూడా) 7.15 విదేశీ మారక నిలవకు స్వదేశీ మార్గము-ప్రసంగం; 7.25 శ్రోతల అభిప్రాయం; 7.30 గీతమాలిక, 8.00 కల్పకం సుబ్రహ్మణ్యం; 8.30 రేడియో న్యూస్ రీల్; 8.40 వాద్యసంగీతం; 9.00 అం. వా; 9.15 వార్తలు, 9.20 విరామ సంగీతం; 9.30 పాశ్చాత్య సంగీతం, 10.30 అం.వా; 10.35 వాతావరణసూచన జన గణ మన - ప్రసార సమాప్తి.

భిలాయ్‌లో చేతకాని అధికారి శల్యసారథ్యం

యిదే పరిస్థితి కొనసాగితే కార్మికుల పోరాటం తప్పదని హెచ్చరిక

ప్రభుత్వం భిలాయ్ ఉక్కుఫ్యాక్టరీలో ఏ విధమైన సాంకేతిక పరిజ్ఞానంలేని వ్యక్తిని ప్రధాన అధికారిగా నియమించారు. ఫలితంగా అత్యంత ఆధునికమైనసోవియట్ యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానంలభ్యమైనప్పటికీఉత్పత్తితీవ్రంగాపడిపోతోంది సాంకేతికంగా ఎంతో పరిజ్ఞానంకలిగి, అర్హత కలవారిని అనేకమందిని ఉద్యోగాలనుండితొలగించి, వారి స్థానంలో తనకు అనుకూలమైనవారిని నియమిస్తున్నాడు కార్మికుల వాంఛలకు విరుద్ధంగా ఐ యన్.టి యు సి నిగుర్తించి, ట్రేడ్‌యూనియన్ కార్యకలాపాలపై నిర్బంధ విధానం అవలంబిస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే అక్కడ అవినీతి గూడుకట్టుకుపోయింది. ఈపద్ధతులేకొనసాగితే భిలాయ్‌ఉక్కు-ఫ్యాక్టరీలోకూడా ఏదో ఒకరోజున తీవ్రపోరాటంతప్పకపోవచ్చును.

ప్రభుత్వ రంగంలోని పరిశ్రమల నిర్వహణ ఏ విధంగా కొనసాగిందనుకున్నదీ మేధావి వర్గాలు కనిపెట్టిచూస్తూనే వున్నారు. ప్రతిచోటా మేనేజిమెంటులో అవినీతి, అశ్రీత పక్షపాతం తాండవిస్తోంది. ట్రేడ్ యూనియన్లవట్ల తీవ్ర నిర్బంధ విధానం అవలంబిస్తున్నారు. పరిణామం కార్మికుల్లో అశాంతి ప్రబలిపోతోంది. దుర్గాపూర్‌లో యిటీవల జరిగిన ఘటనలే అందుకు పరాకాష్ఠ అని చెప్పవచ్చు.

ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానంవల్ల ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో కార్మికులకు, మేనేజిమెంటుకు మధ్య ఆదర్శవంతమైన సంబంధాలు నెలకొంటాయనే ఆశలు ఎటాపంచలై పోయాయి. ఎంతో కాలంగా కార్మికుల్లో పనిచేస్తూ వారి అభిమానాన్ని చూరగొన్న ట్రేడ్ యూనియన్లను గుర్తించడంలేదు. కార్మికుల న్యాయమైన కోర్కెలను అంగీకరించడంలేదు. వారి న్యాయసమ్మతమైన ప్రాథమిక హక్కుల్నే త్రోసిపుచ్చుతున్నారు. ప్రపంచంలో ఏ నాగరిక దేశంలోనులేని దయనీయ పరిస్థితులో జీవించవలసిందిగా కార్మికవర్గాన్ని ఒత్తిడి చేస్తున్నారు.

ఉదాహరణకు భిలాయ్ ఉక్కు ఫ్యాక్టరీలో ఉక్కు ఉత్పత్తిని సంవత్సరానికి 25 లక్షల టన్నులకు పెంచవచ్చు. అక్కడ అత్యంత అధునాతనమైన సోవియట్ యంత్రాలు, సాంకేతిక నైపుణ్యం ఉన్నప్పటికీ వాటిని పూర్తిగా ఉపయోగించుకోకుండా, ఉత్పత్తిని పూర్తిగా కుంటుపరుస్తున్నారు. ఏ విధమైన సాంకేతిక పరిజ్ఞానం లేని

సంబల్ చక్రవర్తి

వ్యక్తిని అక్కడ ప్రధాన అధికారిగా ప్రభుత్వం నియమించడంవల్ల, విప్లవ విధిగా అవినీతి, రాష్ట్రీయ తత్వం, అశ్రీత పక్షపాతం, చెడు సంప్రదాయాలు అమలు జరుగుతుండంవల్ల ఉత్పత్తి కుంటు పడిపోయింది. అందుకు పూర్తి బాధ్యతప్రభుత్వమే వహించవలసి వుంటుంది. భిలాయ్ ఫ్యాక్టరీలోని, అన్ని బాధ్యతాయుత పదవుల నుండి సాంకేతిక నైపుణ్యం, అర్హత కలవారినందరినీ తొలగించి, తనకు అనుకూలమైనవారినే ఆ స్థానాల్లో ఆ అధికారి నియమిస్తున్నాడు. అవసరం లేకపోయినా కొన్ని ఉద్యోగాలను సృష్టించి తన స్వంత మనుష్యుల్ని నియమిస్తున్నాడు. ఫలితంగా ప్రభుత్వఆదాయం తగ్గిపోతోంది. ప్రజాధనం దుర్వినియోగ మౌతోంది. అందుకు ఉదాహరణగా అనేకమంది పేర్లను పేర్కొనవచ్చు. పరిశ్రమ ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోలేక పోడానికి, అరిమలు బాగా పెరిగిపోడానికి పై చర్యలే ప్రధాన కారణం. పై విషయాలపై విచారణ జరిపించమని పార్లమెంటు స్థాయిలో డిమాండు చేసినా ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధతీసుకోనేలేదు.

కార్మికుల అభిమానాన్ని చూరగొన్న ఎ. ఐ. టి. యు. సి., తదితర ట్రేడ్‌యూనియన్లను అణచి వెయ్యడానికి మధ్యప్రదేశ్ కార్మికచట్టం భిలాయ్ మేనేజిమెంటు చేతుల్లో ఒక ఆయుధంగా ఉపయోగ పడుతోంది. ఫలితంగానే మేనేజిమెంటు ఉత్పత్తి పడిపోతోంది. తన దుశ్చర్యల్ని కప్పుచ్చుకోడానికి కార్మికుల అభిప్రాయాలకు విరుద్ధంగా ఐ. యన్. టి. యు. సి. ని గుర్తించింది. కార్మిక సంబంధాలకు సంబంధించిన అన్ని శాఖలను ఒకప్రత్యేక బిల్డింగులోకి తరలించాడు. అక్కడికి ట్రేడ్ యూనియన్ నాయకుల్ని ఎప్పుడోకాని రానివ్వడు. అప్పుడు కూడా వారికి పెర్మనెంటు పాస్ పోర్టు వుంటేనే వస్తారు. మామూలుగా జరిగే ట్రేడ్‌యూనియన్ కార్యకలాపాల్ని ఏవిధంగా అణచివేస్తున్నదీ పై అంశం ఒక్కటే తెలియజేస్తుంది. ఐ. యన్. టి. యు. సి. చేసే మోసాల్ని బహిరంగంగా మేనేజిమెంటు పోగ్రహిస్తోంది.

—ప్రొమోషన్లను, సీనియారిటీలను, యిళ్ళను ప్రత్యేక ధరలకు అమ్మి వేస్తున్నారు. ఐ. యన్. టి. యు. సి. లో సభ్యత్వాన్ని స్వీకరించవలసిందిగా కార్మికుల్ని తీవ్రంగా పీడిస్తున్నారు.

మేనేజిమెంటులో పై విషయాలు చెప్పుకున్నా కనీస న్యాయంకూడా లభించడం లేదు. ఇతర ట్రేడ్ యూనియన్లకు చెందిన కార్మికులపై కక్ష సాధిస్తున్నారు. ఫలితంగా ఫ్యాక్టరీలో పని సక్రమంగా కొనసాగడానికి అవకాశాలే మృగ్యమౌతున్నాయి.

ఇన్ని సమస్యలు పట్టించుకోడమేలేదు. రెండు గిడుల భాగాలను మధ్య తలుపులుకూడా లేవు. నూతనంగా నిర్మించబడిన పారిశ్రామిక కగారాల్లో ముసికివాడలు తయారవుతున్నాయి. ఎండ, వానలనుండి రక్షణలేదు. కనీస అరోగ్య సౌకర్యాలు కూడా అక్కడ లేవు పక్షపాతధోరణి మధ్య ముసికివాడలు సోషలిస్టు ఎద్దని సహకారానికి ఆదర్శప్రాయమైన ఉదాహరణ! పంచవర్షప్రణాళికలు స్వీకరించబడుతుండంవల్ల పై పరిస్థితులే మరి కొంతకాలం కొనసాగితే, కార్మికుల్లో అశాంతి ప్రబలిపోతుంది. ఫ్యాక్టరీ మేనేజిమెంటు, ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏదో ఒక రోజున భిలాయ్ కార్మికులు తీవ్రమైన పోరాటం చేయక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది.

రాజమండ్రిలో త్వరలో వాలంపంక కేంద్రం ఏర్పాటు

రాజమండ్రి, సెప్టెంబరు 23

రాజమండ్రి సహకార పాలడిపో ప్రథమ వార్షికోత్సవ సభను ప్రారంభం చేస్తూ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ పాల కమిషనర్ శ్రీ పి. ప్రభాకరరావు మాట్లాడుతూ, రాజమండ్రిలో త్వరలో 20 లక్షల రూపాయల డేనిష్ క్రెడిట్‌తో దిగుమతి అయిన మెషినరీతో డైరీ ప్లాంట్ స్థాపన జరగబోతుందన్నారు దానికి కావలసిన స్థలాన్ని అపుడే సేకరించటం జరిగిందనీ, ఈ ప్రాజెక్టు ముందు ముందు ఈ జిల్లాలోని కాకినాడ, రామచంద్రపురం, అమలాపురం ప్రాంతాలకు కూడా వ్యాపించే అవకాశం ఉందనీ అన్నారు.

"రాజమండ్రిలో స్థాపించబడిన సహకార మిల్కు డిపో ఒక్క ఏడాదిలోపుగానేరోజుకి 10 వేల లీటర్లపాలు ప్రజలకు సప్లయి చేసే స్థితికి రావడం ముదావహమనీ ఈ డిపో కార్యకర్తలు నిజాయితీతోటీ, చిత్తశుద్ధితోటీ పనిచేస్తే ప్రభుత్వ సహాయం ఎంతయినా లభించే సావకాశాలున్నాయి అని కూడా శ్రీ ప్రభాకరరావు అన్నారు.

ఆ సభకు అధ్యక్షతవహించిన కల్నల్ డి. ఎస్. రాజు "పాలు, పళ్ళ ఎక్కువ తీసుకోవటం ద్వారా ప్రజల ఆహార పదార్థాలను కూడబెట్టవద్దనీ, దానివల్ల ప్రజల ఆరోగ్యం కూడా బాగావృద్ధి అవుతుంద"నీ సహకార రంగంలో స్థాపించిన ఈ పాలడిపోను ప్రజలూ ప్రభుత్వమూ కూడా కృషి చేసి ఈ పథకాన్ని అభివృద్ధికి తేవాలన్నారు.

శ్రీ నూని వెంకట్రామయ్య డిపో పాలకవర్గం తరపున మిల్కు కమిషనరుకు విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు. అందులో పాడి పశువులను కొనుక్కునేందుకు పాలవారికి ఇప్పుడున్న అప్పును 650 రూపాయల నుంచి వెయ్యిరూపాయల వరకూ పెంచవలసినదిగాను, పాలప్రాజెక్టుకై తీసుకున్న స్థలంలో ప్రభుత్వమే తమ ఖర్చులో, భవనాన్ని నిర్మించాలని, పశుగ్రాసం చవకగా రేషాంగానికి అందేట్లు ప్రభుత్వమే పూనుకోవాలనీకోరారు.

శ్రీ పోతుల వీరభద్రరావు ఈసందర్భంగా పాల సంఘం ప్రచురించిన ప్రథమ వార్షికోత్సవ సంచిక మొదటి ప్రతినిధి ఆవిష్కరించారు.

శ్రీ చెరుకువాడ వెంకటరత్నం, ఎన్. వి. వీరభద్రరావు, వరదా అప్పారావు, ఆర్. వి. పెండ్యాల ప్రభృతులు ప్రసంగించారు.

(వి. వి.)

రాజమండ్రిలో విదేశీ మద్య విక్రేతలపై దాడి

రాజమండ్రి, సెప్టెంబరు 23

హైదరాబాద్‌లో రెవిన్యూ బోర్డు స్టేట్ ఇంటెలిజెన్స్‌కు చెందిన పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ మహబూబ్ అలీఖాన్, సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ సి. శ్రీనివాసులు మొన్న రాత్రి ఇటీవ ఇసక వీధిలో విదేశీ మద్యం అమ్మే ఎం. విశ్వనాథం దుకాణంపై దాడిచేసి లెక్కల్లో చూపని 36 సీసాల వివిధమార్కుల విదేశీ మద్యాన్నీ, 2 సీసాల బీరును స్వాధీనం చేసుకున్నారు. ఆ కొట్లో పనిచేసే ఎం. సూర్యనారాయణ, సత్యం అనే వారలను ఈ సందర్భంగా అరెస్టు కూడా చేశారు.

(వి. వి.)

అశ్లీల సాహిత్య విక్రేతలకు జుల్మానా

రాజమండ్రి, సెప్టెంబరు 24

అశ్లీల సాహిత్యం రాజమండ్రి బజారుల్లో అమ్ముతున్నారని నిన్న విజయవాడకు చెందిన గాది దామోదరరెడ్డిని రాజమండ్రికి చెందిన పాండురంగారావును రాజమండ్రి పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. జె. మోహనరావు, సబ్-ఇన్‌స్పెక్టరు శ్రీ బలరామకృష్ణ వారిని అరెస్టుచేసి వారివద్ద నున్న మూడు వేలరూపాయల ఖరీదైన "నిగ్గెయిమ" "కామ లీలలు" అనే గ్రంథాలను పట్టుకున్నారు.

వారిరువురినీ రాజమండ్రి ఫస్టుక్లాస్ మెజిస్ట్రేటు శ్రీ జగన్నాధరాజు బోర్డులో 294 సి.సి.సి. క్రింద కేసు పెట్టగా వెంటనే విచారించి దామోదర రెడ్డికి 5 వందల రూపాయలు, పాండురంగారావుకి 75 రూపాయలు జరిమానా విధించారు. (వి.వి.)

బల్గేరియా ప్రదర్శనలో భారత వస్తుప్రదర్శనశాల

బల్గేరియా దేశంలో ఏర్పాటైన ప్లావ్‌డిస్ అంతర్జాతీయ ప్రదర్శనంలో భారతీయ సరుకులనూ, వస్తువులనూ ప్రదర్శించేందుకు ఉద్దేశించిన అంగడికి సెప్టెంబరు 18 వ తేదీన ప్రారంభోత్సవం జరిగింది. బల్గేరియా ప్రధాన మంత్రి భారతీయ వస్తుప్రదర్శనశాలను మొట్టమొదటిగా సందర్శించారు. ఈ అంతర్జాతీయ ప్రదర్శనలో పాల్గొంటూ వున్న విదేశీ ప్రతినిధివర్గాల నాయకులు కూడా ఆ సమయంలో అక్కడ వున్నారు. బల్గేరియాలో భారత రాయబారి శ్రీ బిల్హనయి స్వాగతంచెబుతూ భారత-బల్గేరియా దేశాలమధ్య వాణిజ్యం ఏ విధంగా అభివృద్ధి చెందుతూ వస్తున్నదీ తెలియ చేశారు. భారత దేశంలో తయారయ్యే ఇంజనీరింగ్ సరుకులనూ, ఇతర వస్తువులూ బల్గేరియా ఇప్పట్లో కంటె హెచ్చుగా కోనేందుకు గల అవకాశాలను కూడా ఆయన పేర్కొన్నారు. ఈ అంగడిలో ప్రదర్శించిన వేరువేరు సరుకులనూ, వస్తువులూ, బల్గేరియా ప్రధానమంత్రి మంచి శ్రద్ధాసక్తులతోవరికించి, సంగతి సందర్భాలడిగి తెలుసుకొన్నారు.

యడ్లపాడు కమ్యూనిస్టు కార్యాలయంఆరంభం

యడ్లపాడు, సెప్టెంబరు 23

18 వ తేదీన సర్వరావుపేటతాలూకా యడ్లపాడు గ్రామంలో గ్రామ కమ్యూనిస్టు పార్టీ కార్యాలయానికి ప్రారంభోత్సవం జరిగినది. ఆఫీసుముందు ఎర్రజెండాను శ్రీ కొరిటాల రత్తయ్య ఆవిష్కరించారు. ఎర్రజెండా విశిష్టతను గురించి మాట్లాడారు. అర్రాతి కమ్యూనిస్టు పార్టీ సభ్యులు సానుభూతిపరుల సమావేశం శ్రీ చెన్నుపాటి సుబ్బారావు అధ్యక్షతన జరిగినది. సభలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణమాట్లాడారు.

14 మంది పార్టీసభ్యత్వం దరుం చెల్లించి తీసుకున్నారు. తాలూకా పార్టీ తరపున శ్రీ గాతర్రం సాగయ్య, శ్రీ కరణం నరసింగరావు పాల్గొన్నారు.

హుజూర్ నగర్ తాలూకాలో కళాశాల అవశ్యకత

హుజూర్‌నగర్, సెప్టెంబరు 24

నల్లగొండజిల్లా హుజూర్‌నగర్ తాలూకాలో ప్రస్తుతం 20 ఉన్నత పాఠశాలలు, 20, మాధ్యమిక పాఠశాలలు వున్నవి. ఉన్నత పాఠశాలల్లో దాదాపు 1000 మంది విద్యార్థులుంటారు. ఈ సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతూ వున్నది.

ఉన్నత పాఠశాల విద్య పూర్తి అయిన తర్వాత కళాశాల విద్య నభ్యసించుటకు విద్యార్థులు చాలా దూరప్రాంతాలకు వెళ్ళి అనేక వ్యయప్రయాసలకు గురికావలసి వస్తూ వుంది.

ఈ పరిస్థితుల దృష్ట్యా హుజూర్ నగర్ తాలూకాలో ఒక కళాశాల స్థాపన అవసరమని భావించి, కోదాడు పంచాయతీ సమితి ఇటీవల జరిగిన సమావేశంలో ఒక తీర్మానమును చేసినది. ఆ తీర్మానము ననుసరించి కళాశాల అవశ్యకతను చర్చించుటకు అక్టోబరు 2 వ తేదీన కోదాడులో తాలూకా గ్రామ ముఖ్యుల సమావేశం ఏర్పాటు చేయబడినది. అన్ని గ్రామాలనుండి ముఖ్యులంతా సమావేశంలో పాల్గొనవలసిందిగా కోరుతున్నారు.

ప్రపంచంలో 2,700 జీవద్భాషలు

ప్రపంచానికి ఇంతవరకూ తెలిసిన భాషలు దాదాపు 6,000 వున్నాయనీ, కాని వాటిలో అనేకం అప్పుడే మృత భాషలుగా తయారయ్యాయనీ 'మోస్కోలోస్కయా ప్రవ్దా' వ్రాసింది. ఇప్పటికి వాటిలో సజీవంగా వున్నవి 2,700 భాషలే. వాటి విస్తరణనుబట్టి ప్రాముఖ్యం ఇలా వున్నది: చైనీస్, ఇంగ్లీషు హిందీ, రష్యన్, స్పానిష్, జర్మన్, జపానీస్, ఫ్రెంచి. భాషల పరిజ్ఞానం విషయంలో ఇజ్రాయెలీది ప్రథమ స్థానం, వారిలో ప్రతివారికీ నగటున మూడు భాషలైనా తెలిసివుంటాయి.

[టాస్]

మోడర్ వీవింగ్ కార్మికుల నిర్ణయాలు

కరీంనగరం, సెప్టెంబరు 23

కరీంనగరంజిల్లా చేనేత కార్మికసంఘ సమావేశం ఈ నెల 12 న సంఘ ఉపాధ్యక్షుడు శ్రీకొరిని ఎల్లయ్య అధ్యక్షతన ఇక్కడ జరిగింది.

కరీంనగరంలోని మోడర్ వీవింగుసెంటరు కార్మికుల సమస్యలను చర్చించి, సెంటరు మేనేజిమెంటుకు 15 కోర్కెలతో కూడిన ఒక మెమొరాండాన్ని యిచ్చారు.

కోర్కెలు: 1965 బోనసుచట్టం మేరకు 1965-66 సంవత్సరానికి కార్మికులందరికీ మూడునెలల వేతనం బోనసు యివ్వాలి. శ్రీ కార్మికులకు కనీసకూలి రు. 1.50 యివ్వాలి. బాదిన్ వెండర్లను, డబుల్ హాంక్ రీలర్సుకి, ట్రిబుల్‌హాంక్ రీలర్సుకి, మీం వార్పర్లకు లాడీకి 10 పైసలు అదనంగా ఇవ్వాలి.

కార్మికులకు పనిలేనప్పుడునెలవేతనంలో సగటు వేతనాన్ని ఆరోజులకు వేతనంగా ఇవ్వాలి.

పెడల్ లూమ్స్‌లో ప్రతి 100 గజాల పడుగుకు రు. 2 లు ఇవ్వాలి, బట్టను చుట్టడం, కుట్టడం వగయిరా పనులకు ఫ్యాక్టరీ కార్మికులన్నే వినియోగించాలి. బయటివారి వినియోగించరాదు.

కార్మిక చట్టం ప్రకారం ఉభయులకు లాభకరమైన పథకాల్ని అమలు జరపాలి. మూడు మహాసభల్లోనే దాటినవారిని పెర్మనెంటు చెయ్యాలి. శ్రీలకు వేతనంపైన మూడు మహాసభలు ప్రయాణ నెలపు యివ్వాలి.

నేతవారికి లాడీకి 25 పైసలు యివ్వాలి

కార్మికులకు వేతనంపై 21 రోజులు స్రీపిలేక నెలపు 15 రోజులు సిక్‌లీవు, 15 రోజులు కాజువల్ నెలపు యివ్వాలి. క్రింటింగ్‌కు పుంజానికి 20 పైసల బోనస్సు యివ్వాలి.

ప్రతి కార్మికునికి రు 30/-లు కనుపత్యం యివ్వాలి.

పై కోర్కెలను మేనేజిమెంటు అంగీకరిందకపోతే 1966 అక్టోబరు 10 నుండి సమ్మెచెయ్యాలని కార్మికులు ఏకగ్రీవంగా నిర్ణయించారు.

బొంబాయి ఆంధ్ర సాంస్కృతిక సంఘ నూతన కార్యవర్గం

బొంబాయి, సెప్టెంబరు 2

బొంబాయిలోని ఆంధ్ర సాంఘిక సాంస్కృతిక సంఘ కార్యవర్గానికి 1966-67 సంవత్సరానికి యీ క్రింది వారు ఎన్నికయ్యారు:

శ్రీ యం. గోపాల కృష్ణరావు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు: శ్రీ. టి. ఆర్. భద్రుడు, ప్రధాన కార్యదర్శి: శ్రీ సి. వీరభద్రరావు, సంయుక్త కార్యదర్శులు: శ్రీ కె. సి. కె. వి. గుప్త, శ్రీ వి. సత్యనారాయణమూర్తి, కోశాధికారి: శ్రీ జి. కాళీపతి, కమిటీ సభ్యులుగా శ్రీ యు తులు వి. హెచ్. గుప్తా, పి. సుబ్బారావు, ఏ విశ్వేశ్వరరావు, జి.వెంకటేశ్వరావు, సి. వి. సుబ్బారావు, మాకేటి వెంకట సుబ్బయ్య, సి. స్వయంప్రకాశగుప్తా ఎన్నుకోబడ్డారు.

సిక్కులను విడదీసిన పునర్వ్యవస్థీకరణ చట్టం

భూపేందర్‌సింగ్ వ్యాఖ్య

అమృతసర్, సెప్టెంబరు 22

పంజాబ్ పునర్వ్యవస్థీకరణ చట్టానికి నిరసనగా పంజాబ్ అంతటా 25 వ తేదీని నిరసన దినముగా జరపాలంటూ అకాలీ దళ అధ్యక్షుడు భూపేందర్‌సింగ్ సిక్కులకు నేడొక విజ్ఞప్తి చేశారు.

ఆరోజు బహిరంగ సభలు, ప్రార్థనలు జరపమని కూడా ఆయన విజ్ఞప్తిచేశారు.

సిక్కుల బలహీనతల్ని యీ చట్టం విస్మరించిందని యీయన సంతకం చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

లేఖలు

ఏలూరు మున్సిపాలిటీ; ఆరోగ్య, పారిశుధ్యం

అయ్యా,

గత పది సంవత్సరములనుండి ఏలూరు ప్రజారోగ్య కార్యక్రమములందు చాల వెనుకబడి యున్నది. ప్రజలకు తగు నీటిసరఫరా లేదు. పెంట వేయుటకు సిమెంటుచరలు (డస్టుబిన్స్) చాల తక్కువగా నున్నవి (డయినేజి సౌకర్యములలో మిగిలిన పట్టణములకంటె చాల వెనుకబడివున్నది. పట్టణములో డయిరీ ఫీనింగు మరుగుకొట్లు విస్తారముగానున్నవి; మున్సిపాలిటీ రూపాయలతో దాదా కట్టుకున్నవారుకూడ సెప్టిక్ లేక ఫ్లష్ టాయిలెట్రిను కట్టించుకున్నవారు బహు తక్కువ. ఆరోగ్యశాఖవారు సెప్టిక్ లెట్రిన్లు, ఫ్లష్ టాయిలెట్రిన్లుగూర్చి విరివిగా ప్రచారముచేయుట ముఖ్య అవసరము. రహదారుల విషయము వేరే చెప్పనక్కర లేదు. ఏలూరులో మొత్తముమీద ప్రతి వీధి కూడా మరమ్మత్తులకు ఎదురుచూచుచున్నది. ఒక అంగుళం వర్షము పడిన వీధులలో నీరు నిలచిపోవుచున్నది. వర్షపు నీరు పోవుటకు కూడా యింతసరకు సరియగు డ్రయినేజి లేదు. దోమల అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్‌లో మొదటి బహుమతి ఏలూరుకు రావచ్చును. సంవత్సరముపొడవునా దోమల బాధను అనుభవించి తీరవలసినదే. ఇవ్వటి ఇంట్లుకట్టు విధానములు ఆరోగ్యాభివృద్ధి కనుగుణముగా నుండవు. నిలాలుగా గాలి వెలుతురు తక్కువగావచ్చు ఏర్పాట్లు లేకుండ యింట్లు నిర్మించారు.

ప్రజారోగ్య ప్రయత్నములకు ప్రభుత్వం, ప్రజలు ముందడుగు వేయవలెను. ముఖ్యముగా వీధిప్రజలు సరుబాధలను రూపుమాపుటకు మంచినీటి సరఫరాను, దోమల నిర్మూలనకు తగుఏర్పాట్లు గావింపవలెను. ప్రతి సంవత్సరము మున్సిపాలిటీ అభివృద్ధి పరచినపనులు ప్రజలకు తెలియపరచుట ఎంతేని అవశ్యకము.

ఏలూరు పట్టణములో కనీసము వందగజములకు ఒక బోరింగు పైపును నిర్మించిన నీటి కొరత కొంతవరకు తగ్గును. పేసనిలో ప్రజలు వదుచున్న యిక్కట్లు తగ్గించుటకు యీ ఉప్పునీరుకూడా ఉపయోగపడును. యీరినల్లు కనీసము వందగజములకు ఒకటి నిర్మించవలెను. వీధి ప్రజలకు ఉపయోగపడు పడుగుదొడ్లు ఎక్కువ చేయవలెను. జనాభా సుమారు లక్ష ఇరవైవేలకు పెరిగినను, మున్సిపాలిటీ పన్నులు పెరిగినను, సౌకర్యములు దినదినమునకు తగ్గుముఖము పట్టినవి. ఇటువంటి మున్సిపాలిటీల అభివృద్ధికి బి. ఎ. ఎస్. ఆఫీసరును కమిషనరుగా వేసిన. అభివృద్ధి కార్యక్రమములు ప్రతిసంవత్సరము ప్రజలకు తెలియజేయుట మంచిదని తలంచుచున్నాము.

ఇట్లు
వి. ఆర్. ఎం. కటికిరెడ్డి,
రామకుటీరం, ఏలూరు.

యం.బి.బి.యస్, బి.యస్‌సి. (అగ్రి) మొదటి సంవత్సరం ఇంటిగ్రేటెడ్ అడ్మిషన్స్

మహాశయా,

ఇంటిగ్రేటెడ్ కోర్సులయిన యం. బి. బి. యస్., బి. యస్‌సి (అగ్రి) అడ్మిషన్సు ఇంకా జరుగలేదు. ఆంధ్రప్రాంతం యం. బి. బి. యస్ సెలక్షన్ కమిటీ జూలై 25 వ తేదీ నుంచి జూలై 30 వ తేదీవరకును, మరల జూలై 30 నుంచి ఆగస్టు 10 వరకును, ఆగస్టు 10 నుంచి ఆగస్టు 16 వరకును పొడిగించిరి. ఇప్పుడు ఆఖరుతేదీ వెళ్ళిపోయి దాదాపు 40 రోజులు కావొస్తూంది. కానీ యం. బి. బి. యస్ సెలక్షన్ కమిటీ ఇంతవరకు సెలక్టు అయిన విద్యార్థుల లిస్టు పత్రికలలో గానీ, కాలేజీ (మెడికల్ కాలేజీ) లందుగాని ప్రకటించ లేదు. ఆగస్టు 29 వ తారీఖు ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌నందు అంధ్ర మెడికల్ కాలేజీ సెలక్షన్ కమిటి(గుంటూరు) వారు ఇంకొక వారమునకు సైనల్ లిస్టు పత్రికలలో ప్రకటిస్తామని ప్రకటించారు. కాని దాదాపు 30 రోజులు కావస్తున్నా సైనల్‌లిస్టు ప్రకటించలేదు.

బ్యాక్‌వర్డు క్లాసులవారికి 20% పి.యు.సి వారికి 50% రిజర్వేషన్ ఇచ్చుట బాగుగనే యున్నది. కాని ఇలా అలస్యము చేయకుండ మీ మాత్రం బాగులేదు.

ఇకపోతే బి.యస్‌సి (అగ్రి) బాచలర్లవారు జూలై 16 వ తారీఖునుండి ఒక్కేసారి ఆగస్టు 16 వ తారీఖునకు పొడిగించబడినది. ఆగస్టు 16వ తేదీ వెళ్ళిపోయి దాదాపు 40 రోజులుకావొస్తూంది. కానీవారుకూడా సెలక్టు అయిన విద్యార్థుల పేర్లు పత్రికలలో ప్రకటించడంకానీ, లేక సెలక్టు అయిన విద్యార్థులకు ఇంటిమేషన్ (పోస్టల్‌ద్వారా) కాని తెలుపలేదు.

వీరినే నమ్ముకొనియున్న విద్యార్థులు, విద్యార్థినులందరూ నిరాశతో నున్నారు. అసలు ఈ సంవత్సర

వి. ఐ. సి. సి.

బ్యాంకుల జాతీయకరణకు తగు అధికారం లభించింది

ఇందుకు వేరే కొత్త ఆదేశం అవసరం లేదని కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికపై చర్చలో శ్రీ కృష్ణమీనన్ వివరణ

శాస్త్రినగర్ (ఎర్నాకుళం), సెప్టెంబరు 25

బ్యాంకులను జాతీయం చేయగల అధికారాన్ని కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక ప్రభుత్వానికి యిచ్చిందనీ, ఈ విషయంలో వేరే ప్రత్యేక ఆదేశం అంటూ ప్రభుత్వానికి యివ్వవలసిన అవసరం లేదనీ నేడు ఎ. ఐ. సి. సి, సమావేశంలో శ్రీ వి. కె. కృష్ణమీనన్ అన్నారు.

బ్యాంకులపై సామాజిక అజమాయిషీ అన్నపదం ఏదేనే ఉపయోగించబడిన విషయాన్ని శ్రీ మీనన్ సభవారి దృష్టికి తెస్తూ ఒక సంస్థపై సామాజిక అజమాయిషీ అంటే జాతీయకరణ దానితోబాటుమరికొంత అదనపు అధికారం క్రింద ఆ సంస్థను తెచ్చుకొనడమేకాక, దేశంలోని సామాజిక ప్రయోజనాలను నెరవేర్చే విధంగా దానిని పునర్వ్యవస్థీకరించడం కూడా దాని అర్థమనీ అన్నారు. అందుచేత సామాజిక అజమాయిషీ అన్నపదం అసలు ఉద్దేశ్యాన్ని ఒక విధంగా నీరుగార్చడం కోసమే ఉపయోగించారనడం సరికాదనీ అన్నారు.

మన రాజ్యాంగ చట్టం, సామాజిక అవసరాలకు వత్తిడులకు అనుగుణ్యమైన ఏధానాలను అనుసరించే మార్గంలో మనదేశం పురోగమించడానికే ఈ ఎన్నికల ప్రణాళిక కొట్టవలసినదనీ, దాన్ని రూపుమాపడం ఒక్కటే సోషలిజానికి మార్గమనీ శ్రీ కృష్ణ మీనన్ అన్నారు. సోషలిజం, స్వావలంబన, సౌహార్దం అనే మూడు ప్రధాన స్తంభాలు ఈ ప్రణాళికకు ప్రాతిపదికలుగా ఉన్నాయని అన్నారు. ప్రణాళికను సభవారు అంగీకరించారని అన్నారు.

అంతకుముందు ఎన్నికల ప్రణాళికపై కేరళమాజీ గవర్నరు శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్ మాట్లాడుతూ ప్రణాళికలో పరస్పర విరుద్ధ విషయాలు ప్రాధాన్యతల వక్రీకరణ వుందని అన్నారు.

రైతులకు కావలసిన అవసరాలను తక్కువ ఖరీదులకు అందేటట్టు చేయాలని పరాపురు సూచించారు.

శ్రీ ఎస్. ఎస్. మిశ్రా (ఎం. పి.) ఎన్నికల ప్రణాళిక ఆవరణీయమైన విధంగానే ఉందన్నారు. బ్యాంకులజాతీయకరణవిషయం ప్రభుత్వానికే వదలాలని అన్నారు.

వ్యవసాయోత్పత్తిని యెక్కువ చేయడానికి అనేక ప్రాథమిక వ్యవసాయ క్షేత్రాలను యేర్పాటు చేయాలనీ, వ్యవసాయంలో ఆధునిక, శాస్త్రీయ పద్ధతులు నేర్చుకొనడానికి రైతులకు సౌకర్యాలు కల్పించాలని శ్రీమతి కారదా ముఖర్జీ సూచించారు.

ప్రభుత్వ సబ్సిడీద్వారా, రైతులకు, ఋణ సౌకర్యాలు కలిగించడానికి అవకాశ, కల్పించాలని అన్నారు. వ్యవసాయరంగం, నిర్మాణయుతమైన రంగంగా వుండాలంటే. వ్యవసాయాన్ని ప్రభుత్వం నిర్వహించే బాధ్యత తీసుకోవాలని అన్నారు.

బ్యాంకులను సామాజిక అజమాయిషీ క్రింద పెట్టడంవలన, లాభం లేదని, యిలా చేసినా, ఆర్థిక కేంద్రీకరణ కొనసాగక తప్పదని అన్నారు.

ధరలను సిరీకరించడం కూడా, ప్రభుత్వ బాధ్యతల్లో ఒకటని అన్నారు. డా॥ హెచ్. ఆస్టిన్ (కేరళ) ప్రసంగిస్తూ సంస్థలను జాతీయంచేసి, నిరంకుశాధికారులైన కొంత మంది ఐ. ఎ. యస్, అధికారులకు, అప్పచెప్పడం జాతీయంగీకరించలేనని అన్నారు.

బ్యాంకులను జాతీయం చేయాలన్న సూచనను బలపరుస్తూ దానికి సక్రమమైన కాలపరిమితి నిర్ణయించాలని అన్నారు.

కొన్ని రాష్ట్రాల ఆర్థికాభివృద్ధిలో అసమానతను తొలగించాలనీ, సామాజిక పరిస్థితి ప్రాతిపదికపై ఋణ సౌకర్యాలు యిచ్చేస్థానే, నైపుణ్యంగలవారికి చొరవ ప్రోత్సాహం యిచ్చే పద్ధతిని ప్రవేశ పెట్టాలని అన్నారు.

అత్యవసర వస్తువుల నేకరణ, ప్రభుత్వ ప్రత్యక్ష బాధ్యతగా వుండాలనీ, యీ పద్ధతిని, సహకార సంఘంద్వారా చేయాలని అన్నారు.

శ్రీమతి రోశమ్మ అబ్రహం ప్రసంగిస్తూ రాష్ట్రాల అవసరాలపట్ల కాంగ్రెస్‌పార్టీ శ్రద్ధ సన్నగిల్లుతూ వుండడం లేదని యిక్కడ ప్రజలు విశ్వసిస్తున్న కారణంగా, గతంలో కాంగ్రెస్ కేరళలో ఓడిపోయినదని అన్నారు.

గత మూడు ప్రణాళికలలో మొత్తం కేటాయింపులలో 2 శాతం కంటే తక్కువే కేరళ భాగం వుంటుంది. కనీసం 4 శాతం అయినా వుండాలని అడుగుతున్నానని ఆమె అన్నారు.

ప్రజలకు అత్యవసర వస్తువులు సహేతుకమైన ధరలకు అందేలా చూడడం ప్రభుత్వ కర్తవ్యమని అన్నారు.

కేరళ మాజీ గవర్నర్ శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ ప్రసంగిస్తూ కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ఫూర్తి దైవిధ్యాలున్నాయనీ, అవసరమైన మేరకు లేవని ప్రాధాన్యత లేవని ఇందులో వున్నాయని కొందరంటున్నారు గానీ లేదు అని అన్నారు.

"వయసేసి. ఊహాయిదాను తిరిగి వ్రాయాలని ప్రార్థిస్తున్నాను. ప్రజల హృదయాలను మారుగానే విధంగా తిరిగి మరాయి దాను రూపొందించండి." అని జైన్ అన్నారు.

వ్యవసాయానికి సంబంధించి, ఊహాయిదా మార్పులోయిస్తేయి అయిదు అన్నారు

1956 సంవత్సరంలో ఏరు పాలిస్తే ఒక ట్రాక్టర్ ఏరు 150 శాతం పెరిగింది. ఎరువుల ఏరు ప్రమాణం పి భాగంలో లేదు. గ్రామీణ రంగంలో నున్నాయి క్రిమి సంహారిణి మందుల ఏరు అయిదు కి 20 రూపాయలు అమ్ముతున్నది.

ఈ సంస్కరణలు వ్యవసాయాభివృద్ధికి ముఖ్యమైనవి. ఉత్తర ప్రదేశ్ ఒక్క రాష్ట్రంలోనే కౌలుదారుపద్ధతిని అమలుపరుస్తున్నారు. భూసంస్కరణల ప్రాముఖ్యాన్ని ఈ ముసాయిదా తయారు చేసిన వారు గమనించివుండవలసింది" అని శ్రీ జైన్ అన్నారు.

ధరలు పెరుగుదలపై శ్రీ జైన్ మాట్లాడుతూ, యీ విషయంపై ముసాయిదా రచయితలు మూలమూత్రాలే మరచిపోయినట్లున్నారని అయన అన్నారు.

ధరలు పెరుగుదలను, వినిమయ సహకార సంస్థలు అరికట్టగలవని ముసాయిదాలో చెప్పారు. క్రమబద్ధం కాని, వినిమయ సహకార సంస్థలవల్ల ధరలు యెప్పుడూ అదుపులోనికిరావు అని అన్నారు.

తొలిరోజు చర్చ

కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ప్రణాళికపై చర్చ సందర్భంగా నిన్న ఎ. ఐ. సి. సి సమావేశంలో పెక్కుమంది కాంగ్రెస్ నాయకత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

అధిష్టానవర్గంలో ఐక్యత లేదని, నాయకత్వం ప్రజలలో విశ్వాసాన్ని పెంపొందించలేకపోయిందని పలువురు సభ్యులు విమర్శించారు.

నేడు 6 గంటలపాటు జరిగిన చర్చలలో పెక్కుమంది బ్యాంకులను జాతీయం చేయాలని, జాతీయ ఆహార విధానాన్ని రూపొందించి, కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ పటిష్టంగా అమలుజరపాలని డిమాండు చేశారు.

మొత్తం 700 మంది ఎ.ఐ.సి.సి. సభ్యులు, అసోసియేటెడ్ సభ్యులకుగాను, దాదాపు 370 మంది హాజరయ్యారు.

బ్యాంకులను జాతీయం చేయవలసిన ఆవశ్యకతను గురించి శ్రీ జోకిమ్ ఆల్వా (మైసూరు) నొక్కి చెప్పారు.

ఆయన యిలా అన్నారు:

"దేశంలోని బ్యాంకులను జాతీయం చేయకపోతే, సోషలిస్టు తరహా సమాజంలో ఏమాత్రం అభివృద్ధియైనా సాధించే అవకాశముండదు, 60 కి పెగావున్న పెద్దాల్లు బ్యాంకులు కొద్దిమంది హస్తగతమైవుండి, వారికి బలమైన ఆయుధంగా ఉపయోగపడుతున్నాయి. రోజుకు 5 లేక 6 క్యాలరీల ఆహారంకన్నా ఎక్కువ పొందలేని లక్షలాది సామాన్య ప్రజానీకానికి ఆ బ్యాంకులవల్ల ఎట్టి ఉపయోగం వుండటంలేదు.

ప్రజాస్వామ్య సూత్రాలను గురించి బోధిస్తూవుంటాం. అయితే వాటిని మనం అమలు జరపటంలేదు, మన మంత్రులు సామాన్య ప్రజానీకానికి మార్గదర్శకంగా వుండి, ఉన్నతమైన నైతిక ప్రమాణాలు గల జీవితాన్ని గడపాలి. సరైన నాయకత్వం కావాలని, ప్రజలు కోరుతున్నారు. కేరళగానీండి, బెంగాల్‌గానీండి లేక ఏహాగానీండి, అన్ని ప్రాంతాలలోని సామాన్య ప్రజానీకం మంచివారే"

శ్రీ గాథదర్‌దేవ్ (ఒరిస్సా) మాట్లాడుతూ ధరలను అదుపులో పెట్టేందుకు దృఢనిశ్చయంతో చర్యలు గైకొనాలని, ఆహార ధాన్యాలను, ఇతర జీవితావసర సరుకులను అత్యధికంగా పండించేందుకు అవసరమైన ఎరువులను కల్పించాలని ఆయన అన్నారు

శ్రీమతి తారాకేశ్వర సిన్హా (బీహార్. మాట్లాడుతూ. ఎన్నికల ప్రణాళికలో వాగ్దానాలు తక్కువ. ఎన్నికల ప్రణాళికలో ఆచరణీయమైన విధానాలు ప్రోదాన్యతల వక్రీకరణ వుందని అన్న

దేవసుందరంగారికి పత్నీ వియోగం

నూజివీడు, సెప్టెంబరు 24

కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మికసంఘం కార్యదర్శి శ్రీ కొడ్డు దేవసుందరంగారి భార్య సక్కుబాయిగారు నూజివీడు తాలూకా హనుమంతులగూడెంలో సెప్టెంబరు 23 వ తేదీ మధ్యాహ్నం కన్నుమూశారు.

గత మూడు సంవత్సరాల నుండి ఈమె క్షయ వ్యాధితో బాధపడుతూవచ్చారు. శ్రీమతి సక్కుబాయి కమ్యూనిస్టుపార్టీ సభ్యురాలు, ప్రాథమిక పాఠశాల వుపాధ్యాయినిగా పని చేస్తూ కమ్యూనిస్టుపార్టీకి సేవజేశారు. ఆమెకు ఇద్దరు కుమార్తెలు.

ఈవార్త తెలియగానే జిల్లా కమ్యూనిస్టు సమితికార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు కార్యదర్శి శ్రీ నుంచి నాయకులు శ్రీయుతులు తంపాని జగన్నాథరావు, సుగసాని విశ్వేశ్వరరావు, అక్కినేని సత్యనారాయణ, పశుపులేటి నారాయణగార్లు హనుమంతులగూడెంవెళ్ళి దేవసుందరంగారికుటుంబాన్ని పరామర్శించి వచ్చారు. దేవసుందరంగారి కుటుంబానికి, కమ్యూనిస్టు పార్టీకి సంతాపంతెలిపిన ఈ వివరాలకు జిల్లాసమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు సంతాపాన్ని ప్రకటిస్తున్నారు. (వి. వి.)

సికిందరాబాద్‌లో రైల్వే ఉద్యోగుల ప్రదర్శన

హైదరాబాద్, సెప్టెంబర్ 24

సెంట్రల్ రైల్వే కర్మాగార సంఘం పిలుపును పురస్కరించుకొని నేడు సికిందరాబాద్ సెంట్రల్ రైల్వే కార్యాలయం ముందు, వేలమంది ఉద్యోగులు నిరసన దినోత్సవాన్ని జరిపారు.

ప్రదర్శకులచేతల్లో బ్యాడ్జీలను ధరించారు. కార్మిక మండలం యేర్పాటు చేయడంలో, తమకు జరిగిన అన్యాయానికి నిరసన ప్రకటించడానికి, ప్రమోషన్ యివ్వడంలోనూ, సీనియారిటీ సౌకర్యాలు కలిగించడంలోనూ, క్వార్టర్లు కేటాయించడంలోనూ తమకు జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా, యీ ప్రదర్శన యేర్పాటు చేశారు.

డివిజనల్ కార్యాలయంముందు ఉద్యోగుల బహిరంగసభ జరిగింది. శ్రీ బి. రాములు యీ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ సోమశేఖర్ ప్రసంగిస్తూ ఉద్యోగుల నియామకాలకు ప్రమోషన్‌కు సంబంధించిన ఆదేశాలను రైల్వేబోర్డు నవరించాలని అన్నారు.

సికిందరాబాద్ రైల్వే ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయించకపోతున్న పరిపాలనాయంత్రాంగం వైఖరివల్ల ఆయన వివరాలు వ్యక్తపరిచారు.

యు.జి.సి. వేతనాలు అమలు పరచాలి

విద్యామంత్రికి కళాశాల ఉపాధ్యాయుల మెమొరాండం

హైదరాబాద్, సెప్టెంబరు 24

1966 ఏప్రిల్ 1 నుండి సవరింపబడిన యు. జి. సి. వేతనాలను యివ్వాలనీ, అనే పైంటు లెక్చరర్‌ను లెక్చరర్‌గా నియమించాలనీ, ప్రభుత్వ కళాశాల, విశ్వవిద్యాలయ, ఉపాధ్యాయుల మధ్య వేతనాల వ్యత్యాసం తొలగించాలని విజ్ఞప్తి చేస్తూ, రాష్ట్ర విద్యామంత్రి శ్రీ బలరామిరెడ్డికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కళాశాలల ఉపాధ్యాయుల సంస్థ కన్వీనర్ శ్రీ విశ్వనాథమూర్తి, కార్యదర్శి శ్రీ రాధాకృష్ణన్ నేడు ఒక మెమొరాండాన్ని సమర్పించారు.

విద్యావిధానం విజయవంతం కావడం, ఉపాధ్యాయుని శక్తి స్వభావంమీద ఆధారపడి వుంటుందనీ, కాబట్టి ఉపాధ్యాయులకు సహేతుకమైన వేతనాలు, ప్రోత్సాహం యివ్వడం అవసరమని వారు తెలియచేశారు.

ఉపాధ్యాయులను, మేధావులకు ఆకర్షించడానికి వారు, మంత్రికి అనేక విషయాలు తెలియచేశారు. యు. జి. సి. వేతనాలు అమలుపరచడానికి తనకు వీలైనంత చేస్తానని ప్రతినిధివర్గానికి మంత్రి బలరామిరెడ్డి హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది.

ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల బిల్లులు

సకాలంలో మంజూరు చేయాలని ఆదేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 24

తెలంగాణా ఎయిడెడ్ - ప్రయివేటు, పాఠశాలల ఉపాధ్యాయుల గిల్డ్ ప్రతినిధివర్గం విజ్ఞప్తి మీదట, అకౌంటెంట్ జనరల్, ఆయాశాఖల ఆదేశాలు పంపిస్తూ ప్రతినెలా, మొదటి తేదీన బిల్లులు, చెక్కులను ప్రభుత్వ ఉద్యోగులిచ్చినవలెనే మంజూరు చేయాలని ఆదేశాలను పంపించారు. అదేరోజున డబ్బు తెచ్చుకోవడానికి వీలుగా మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ విషయమై ఉపాధ్యాయుల గిల్డ్ నేడొక ప్రకటన జేసింది.

బెంగాల్‌కు చెందిన సుశీలాకుమార్‌దాస్ గుప్తా కాంగ్రెసు పార్టీకి రాజీనామా యిచ్చారు.

మానవుల పాలిటి భయంకర మహమ్మారి మశూచి వ్యాధి

జాతీయ మశూచి నిర్మూలన వారోత్సవాలు 1966 సెప్టెంబరు 25 నుంచి అక్టోబరు 1 వ తేదీవరకు దేశవ్యాప్తంగా జరగనున్నాయి. అతి భయంకరమైన మశూచి వ్యాధి వల్ల కలిగే భయంకర పరిణామాలనూ, ఈ వ్యాధిని నిర్మూలించడానికి తీసుకోదగు చర్యలనూ ఈ వ్యాసంలో వివరించడం జరిగింది.

చరిత్ర ఉదయించడానికి పూర్వం నుంచీ మానవజాతిని పట్టి పీడిస్తున్న వ్యాధులలో మశూచి ఒకటి. ప్రాచీన భారతీయ, చైనా సాహిత్య గ్రంథాలలో ఈ వ్యాధి లక్షణాలను బట్టి తంగా వర్ణించడం జరిగింది. మశూచి సోకితే మరణం తప్పదన్నభావంతో చైనాలోని తల్లులు తమ పిల్లల సంఖ్యను చెప్పేటప్పుడు మశూచి సోకినవారి సంఖ్యను మినహాయించి చెప్పేవారట. మశూచి వ్యాధి పట్ల ప్రపంచం మొత్తంమీద అనేకమంది మరణించడం, కొందరి రూపు పూర్తిగా మారిపోవడం, మరికొందరి అంగవైకల్యం, అంధత్వం సంప్రాప్తించడం జరుగుతూ వస్తున్నాయి. మత యుద్ధాల కాలంలో ఈ వ్యాధి యూరప్‌కు వ్యాప్తి చెంది, అక్కడనుంచి దేశం తరువాత దేశానికి సోకుతూ వచ్చింది. ఈ వ్యాధి నోటబడి మరణించినవారిలో రాజులు, మహారాజులు, రాజకీయ వేత్తలు, సైనికులు, కవులు ఎంతోమంది. వున్నారు. ఆ తరువాత వాణిజ్య నౌకలు ప్రయాణంచేసే మార్గాలద్వారా ప్రపంచమంతటికీ ఈ వ్యాధి వ్యాపించింది. అమెరికాను కనుగొన్న తరువాత 15వ శతాబ్దానికల్లా స్పెయిన్ దేశస్థులు ఈ వ్యాధిని పశ్చిమార్ధ గోళానికి తీసుకువచ్చారు. ఫలితంగా స్వల్పకాలంలోనే అమెరికాలోని 35 లక్షలమంది రెడ్ ఇండియనులు ఈ వ్యాధివల్ల మరణించడం జరిగింది. 1707 లో ఐస్‌లాండ్‌లో ఈ వ్యాధి వచ్చి 3 వ వంతు జనాభాను తుడిచిపెట్టింది.

క్లుప్తంగా మశూచి వ్యాధియొక్క భయంకర చరిత్ర ఇది. అయితే ఈనాడు ఈవ్యాధి నిరోధానికి వైద్యపరిశోధన కృషి ఫలితంగా శక్తివంతమైన మందును కనుగొన్నందువల్ల ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలలో ఈ వ్యాధి దాదాపుగా మటుమాయమై పోయింది. యూరప్‌లో 1961 వ సంవత్సరంలో 27 గురికి మాత్రమే మశూచి వ్యాధి సోకింది, అదే సంవత్సరంలో భారత దేశంలో 45380 మందికి మశూచివ్యాధి సోకి వారిలో 12,480 మంది మరణించారు. ఇప్పటికీ మన నాగరికతకు ఈ వ్యాధి గొడ్డలిపెట్టుగానే వుంది.

మశూచి ఒకవ్యాధి; అంతే కాని దేవత ఆగ్రహంకాదు

అజ్ఞానం, అనుమానాలు మనదేశంలో ఈ వ్యాధి నిర్మూలనకు అడ్డంకులుగా తయారైనాయి. ప్రజల మూఢనమ్మకాలపట్ల ఈ వ్యాధి మరింత పెంపొందుతున్నదేకాని తగ్గడములేదు. మనపై ఏదో ఒక దేవతకు ఆగ్రహం రావడంవల్ల ఈ వ్యాధి కలగడంలేదని ఈనాడు మనమందరం తెలుసుకున్నాం. మత విశ్వాసం సన్నగిలడంవల్లగానీ, లోగడచేసుకున్న పాపాలవల్లగాని ఏదో దేవతకు అపకారం చెయ్యడంవల్లగాని ఈ వ్యాధి వస్తోందనడం నర్వాబద్ధం. ఇది కేవలం మూఢనమ్మకం.

విషపూరితమైన ఒక సూక్ష్మ క్రిమిద్వారా మశూచి వ్యాధి కలుగుతోంది. శక్తివంతమైన ఎలక్ట్రానిక్ సూక్ష్మదర్శిన్యారానే ఈ క్రిమిని మనం చూడగలం. మశూచి సోకిన వ్యక్తి యొక్క శరీరంలో ఈ క్రిమి ఉంటుంది. ఆ వ్యక్తి దగ్గినపుడు, తుమ్మినపుడు ఈ క్రిమి బయటికి వస్తూవుంటుంది. ఆ వ్యక్తి వక్కబట్టలూ, అతను వాడుకునే ఇతర వస్తువులద్వారా కూడా ఈ క్రిమి ఇతరులకు వ్యాపిస్తూ వుంటుంది. మశూచి పుళ్లు పెచ్చులుకట్టి, ఆ పెచ్చులు క్రింద పడినపుడు పెచ్చులు పొడి అయిపోయి, మశూచి క్రిములు గాలిలో కలిసిపోతాయి. ఆరోగ్యవంతులైన, ఆ గాలిని పీల్చడం సంభవిస్తే అతనికి ఆ వ్యాధి సోకడం సంభవిస్తుంది. మశూచి క్రిమి మానవ శరీరంలో ప్రవేశించిన తరువాత అభివృద్ధి అయి, క్రిముల సంఖ్య ఎక్కువ కావడానికి వన్నెండు నుంచి పద్నాలుగు రోజులు పడుతుంది, మొదటి మూడు రోజులూ, జ్వరం, తలనొప్పి, వెన్ను నొప్పి ఒక్కొక్కప్పుడు వాంతులూ వుంటాయి. తరువాత శరీరమంతటా పొక్కులు కనిపిస్తాయి. అవిరోజురోజుకూ పెద్దవౌతాయి ఏడవరోజుకి అవి చీము పడతాయి, తరువాత అవి ఎండి సుమారు మూడు వారాలకి పెచ్చులురాలి పోతాయి. ఆ పొక్కులు కనిపించినబోట్ల శాశ్వతమైన నల్లని మచ్చలు ఏర్పడతాయి.

ప్రజలలో కొన్ని వర్గాలవారు మశూచి వ్యాధి రాకుండా తమని తల్లిగా చూడమని తమ దేవతను మొక్కుబడులు చెల్లిస్తారు. అదికేవలం మూఢనమ్మకంమీద ఆధారపడిన పద్ధతి కావడంవలన దానివల్ల ఎట్టి ప్రయోజనం వుండదు.

నిరోధక చర్యలు

మశూచి వ్యాధి నిరోధానికి టీకాలమందు ఒక్కటే శరణ్యం. అది చాలా సులభమైనది, సురక్షితమైనది, ఫలప్రదమైనది. అయితే ఈ టీకాల మందు జాగ్రత్తగా ఎక్కించాలి, ఒకసారి టీకాలు వేస్తే వాటి ప్రభావం మూడేళ్ళవరకేవుండుంది కాబట్టి, ప్రతి 3 ఏళ్ళకొకసారి విధిగా టీకాలు వేయించుకోవాలి. 3 ఏళ్లకితం టీకాలు వేయించుకున్నవారికి ఈ వ్యాధి రానేరాదు. పొరపాటున వచ్చినా ఎక్కువ పాడించదు. కొందరికి టీకాలువేసిన 8 లేక 7 రోజుల తరువాత ఈ వ్యాధి కనిపించవచ్చు. కాని అదికూడా ఎక్కువ బాధించదు.

ప్రతివారికీ తప్పని సరియైన టీకాలు

ప్రతి శిశువుకూ మూడుమాసాలు రాగానే టీకాలు తప్పనిసరిగా వెయ్యాలి. గర్భిణీస్త్రీలకు గర్భవతివచ్చిన మూడునెలల తరువాత టీకాలు వేసి తీరాలి. టీకాలు వేసుకొని గర్భిణీస్త్రీలకు ఈ వ్యాధి ఉధృతంగా వచ్చి పెక్కు సందర్భాలలో మరణానికి దారితీయటంకద్దు. టీకాలమందు గర్భిణీస్త్రీకిగాని, గర్భంలోని శిశువుకుగాని ఏవిధమైన చెడుపూ చెయ్యదు, గర్భిణీ స్త్రీకి టీకాలు వేయడంవల్ల గర్భస్థ శిశువుకు వ్యాధి నిరోధక శక్తి పెంపొందుతుంది. భయంకరమైన చర్మవ్యాధులతోనూ, లేక మరే ఇతర దీర్ఘ వ్యాధులతోనూ బాధపడుతున్నప్పుడు మాత్రం టీకాలు వేయించుకోకూడదు. ఆ వ్యాధులు తగ్గేవరకూ ఆగాలి.

జాతీయ కార్యక్రమం మశూచి నిర్మూలన

మన దేశంలో మశూచివ్యాధి నిర్మూలనకు ఒక జాతీయ కార్యక్రమం 1962 నుంచీ అమలు జరుపుతున్నారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన అంశాలు, ఇంటింటికీ వెళ్ళి స్త్రీలూ, పురుషులూ చిన్న పిల్లలూ, మొదలైన వారి జాబితా తయారు చేయడం,వారందరికీ శక్తివంతమైన మందుతో టీకాలు వేయడం, వేసిన టీకాలు సక్రమంగా వున్నాయో లేదా. అని పరీక్షించడం. సక్రమంగా వేయబడిన వారికితిరిగివేయడం, క్రొత్తగాజన్మించిన శిశువులందరికీ టీకాలు వేయడం, ప్రతి ఒక్కరికీ ప్రతి మూడేళ్ళ కొకసారి తిరిగి టీకాలు వేయడం ఈ కార్యక్రమం లక్ష్యాలలో ముఖ్యమైనవి. టీకాలు వేయించుకోడం ఎంతో సులభమైన, సూక్ష్మమైన పద్ధతి, బాధ ఏమీవుండదు ఉపశమనం వేస్తారు. ఒకవేళ కవంత బాధ కలిగినా ఈ భయంకరమైన వ్యాధికి గురికావడంకంటె ఆ కవంత బాధను ఓర్చుకోవడం మేలు. వ్యాధి వచ్చిన తరువాత చికిత్సకోసం పడుగెత్తడం కంటే. వ్యాధి అసలు రాకుండా చేసుకోడం సర్వోత్తమం. పైగా ఆరోగ్యశాఖ సిబ్బంది మీ ఇంటికి వచ్చి టీకాలువేసి వెడతారు. ప్రజలందరూ ముందుకువచ్చి వారినీ, వారి కుటుంబాలనూ సమాజాన్నీ ఈ వ్యాధినుంచి రక్షించుకొని జాతికి మేలు చేకూర్చారి.

రాష్ట్రపతి సందేశం

మశూచి నిర్మూలన వారోత్సవ సందర్భంలో రాష్ట్రపతి డాక్టర్ ఎస్, రాధాకృష్ణన్ ఈక్రింది సందేశం ఎంపారు.

"1962 లో ప్రారంభించిన జాతీయ మశూచి నిర్మూలన పథకం ఫలితంగా దేశజనాభాలో నూటికి 80 మందికి టీకాలు వెయ్యడం జరిగిందని తెలుసుకొని ఎంతో ఆనందిస్తున్నాను. మశూచి టీకాలవల్ల దేశంలోని అనేక ప్రాంతాలలో, ఈ వ్యాధి వ్యాప్తిని అరికట్టడం జరిగింది, కొత్తగా జన్మించే శిశువులందరికీ మశూచి టీకాలు విధిగా వేయడం అవసరం. మశూచి నిర్మూలన కృషిలో పాలుపంచుకోవలసిన అగత్యం త్వరలోనే మనకు తొలగిపోతుందని ఆశిస్తున్నాను."

సుశీలా నయ్యార్ సందేశం

ఆరోగ్య కుటుంబ నియంత్రణ శాఖా కేంద్ర మంత్రి డాక్టర్ సుశీలా నయ్యార్ ఈ క్రింది సందేశాన్ని ఎంపారు:

"ఈ ఏడు కూడా సెప్టెంబరు 25 వ తేదీ నుంచి అక్టోబరు 1 వ తేదీ వరకు మశూచి నివారణ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిసినందుకు సంతోషించాను. ఈకార్యక్రమం మేరకు నిర్వహించిన కృషి ఫలితంగా దేశంలో మశూచి వ్యాధి చాలా వరకు తగ్గడంవల్ల నాకెంతో సంతృప్తిగా వుంది. మశూచి వ్యాధిని సమూలంగా నిర్మూలించడానికి, దేశ ప్రజలందరూ ఈ మంత్రిత్వశాఖతోపూర్తిగానహకరిస్తారనిఆశిస్తున్నాను."

ప్రధానమంత్రి సందేశం

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ క్రింది సందేశం పంపారు.

"మశూచి వ్యాధి ఇంకా నిర్మూలింపబడవలసిన దేశాలలో భారతదేశం ఒకటి. ఈ మహమ్మారిని రూపుమాపడానికిఅందరూశక్తులూ కృషి చేయాలి. ఇంతవరకూ సాధించిన సత్ఫలితాలు మన ఆరోగ్య శాఖ సిబ్బందికి ఇతోధిక ప్రోత్సాహాన్ని కలిగించి, నిర్మూలన కృషి జరుపడం కాపాడి, ప్రభుత్వ సంస్థలూ, మున్సిపల్ సంఘాలూ, పంచాయతీ సంస్థలూ, స్వచ్ఛంద సంస్థలూ పరస్పర సహకార సమన్వయాలతో ఈ కృషి నిర్వహణను సమం చిగించాలి. ఈ వారోత్సవాలు జయప్రదం కావాలని కోరుకూ నా శుభాకాంక్షలను అందచేస్తున్నాను."

ఉపరాష్ట్రపతి సందేశం

"కేంద్ర ఆరోగ్య కుటుంబ నియంత్రణ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఈ నెల 25 నుంచి అక్టోబరు 1 వరకు జాతీయ మశూచి నివారణ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిసినందుకు సంతోషించాను. ఈకార్యక్రమం మేరకు నిర్వహించిన కృషి ఫలితంగా దేశంలో మశూచి వ్యాధి చాలా వరకు తగ్గడంవల్ల నాకెంతో సంతృప్తిగా వుంది. మశూచి వ్యాధిని సమూలంగా నిర్మూలించడానికి, దేశ ప్రజలందరూ ఈ మంత్రిత్వశాఖతోపూర్తిగానహకరిస్తారనిఆశిస్తున్నాను."

ప్రధానమంత్రి సందేశం

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ క్రింది సందేశం పంపారు.

"మశూచి వ్యాధి ఇంకా నిర్మూలింపబడవలసిన దేశాలలో భారతదేశం ఒకటి. ఈ మహమ్మారిని రూపుమాపడానికిఅందరూశక్తులూ కృషి చేయాలి. ఇంతవరకూ సాధించిన సత్ఫలితాలు మన ఆరోగ్య శాఖ సిబ్బందికి ఇతోధిక ప్రోత్సాహాన్ని కలిగించి, నిర్మూలన కృషి జరుపడం కాపాడి, ప్రభుత్వ సంస్థలూ, మున్సిపల్ సంఘాలూ, పంచాయతీ సంస్థలూ, స్వచ్ఛంద సంస్థలూ పరస్పర సహకార సమన్వయాలతో ఈ కృషి నిర్వహణను సమం చిగించాలి. ఈ వారోత్సవాలు జయప్రదం కావాలని కోరుకూ నా శుభాకాంక్షలను అందచేస్తున్నాను."

సుశీలా నయ్యార్ సందేశం

ఆరోగ్య కుటుంబ నియంత్రణ శాఖా కేంద్ర మంత్రి డాక్టర్ సుశీలా నయ్యార్ ఈ క్రింది సందేశాన్ని ఎంపారు:

"ఈ ఏడు కూడా సెప్టెంబరు 25 వ తేదీ నుంచి అక్టోబరు 1 వ తేదీ వరకు మశూచి నిర్మూలన జాతీయ వారోత్సవాలు జరుపబడుతున్నందుకు చాలా సంతోషంగావుంది.

ఇంతవరకు దేశ ప్రజలలో నూటికి 80 మందికిపైగా టీకాలు వేయడం జరిగిందని విన్నప్పుడు సంతృప్తి కలుగక మానదు. దీని ఫలితంగా మశూచి తగ్గింది. అయితే, ఈ వ్యాధిని పూర్తిగా అరికట్టడం జరగలేదు.

కొన్ని రాష్ట్రాలలో కొన్ని జిల్లాలలోనూ కొన్ని కొన్ని పట్టణాలలోనూ మశూచి సోకుతున్నట్లు తెలుస్తున్నది. అంటే, ఇంకా మిగిలినవారికి కూడా టీకాలువేయడానికి తీవ్రంగా కృషి చేయవలసి వుందన్నమాట. ఇందుకు, ప్రజారోగ్యశాఖ సిబ్బంది, సంఘ నాయకులు సహాయ సహకారాలు అవసరం. మనందరం పట్టుదలతో కృషిచేసినట్లయితే దేశంలో ఈ వ్యాధిని సమూలంగా నిర్మూలించగలమని గుర్తుంచుకోవాలి.

ఈ మహత్తర కృషిలో ప్రజలందరూ చురుగ్గా సహకరించాలనినేనుప్రజ్ఞప్తి చేస్తున్నాను. టీకాలు వేసుకోవడానికి ఇంతవరకు విముఖంగా వున్నవారుకూడా అందుకు సమ్మతించే పద్ధతిన ప్రజాభిప్రాయాన్ని సమీకరించడానికి ఇప్పుడు ఈ వారోత్సవాలు తోడ్పడతాయని ఆశిస్తున్నాను."

కాశ్మీరుకు నుండి శ్రీమతి లలితాశాస్త్రి నిన్న మధ్యాహ్నం న్యూఢిల్లీ చేరుకొన్నారు.

* *

భద్రాచలం తహసీల్ ఉద్యోగులు త్వరలో కోర్కెల దినోత్సవాన్ని జరుపుతారు.

కేరళ లేఖ

ఏడు ప్రతిపక్షాల సమావేశం విశేషాలు

తిరువనంతపురం, సెప్టెంబరు 23

కేరళలోని ఏడు ప్రతిపక్షాలు గత వారంలో విధాన ప్రకటన ముసాయిదాను ఆమోదించడంతో ఐక్యసంఘటనకు ప్రాతిపదిక ఏర్పడింది.

రాష్ట్రస్థాయిలోను, అఖిలభారత స్థాయిలోను తమ పార్టీలమధ్య అనేక సమస్యలపై అభిప్రాయభేదాలు కలవాట నిజమేనని బాహాటంగానే అంగీకరించారు. అయితే కేరళలో ప్రజలకు ప్రయోజనం చేకూర్చే విధానాలను అమలుజరిపే స్థిరమైన ప్రభుత్వాన్ని తాము ఏర్పాటు చేయగలమన్న విశ్వాసాన్ని ఆయా ప్రతిపక్షాలు వెల్లడించాయి.

కేరళను అలక్ష్యంచేస్తున్న కేంద్రప్రభుత్వ ధోరణిని మార్చివేయడం, ఆర్థిక, తదితర విషయాలలో రాష్ట్రానికి ఇతోధిక స్వతంత్ర పాలనాధికారాలను సంపాదించడం, కేరళ పారిశ్రామికీకరణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించటం,లోగడకాంగ్రెసుప్రభుత్వం చేసిన వ్యవసాయ సంబంధాల చట్టాన్ని మార్చి, దానిని రైతులకు మరింత ప్రయోజనకరమైనదిగా చేయడం దొంగ సారా బట్టీలు వ్యాపారాన్ని నిర్మూలించే విధంగా మద్య నిషేధ విధానాన్ని సవరించడం, ఆహార వ్యాపారంలో ప్రభుత్వం ప్రవేశించడం ప్రభుత్వోద్యోగుల నియామకం విషయంలో పోలీసులు ఆరాలు తీసే పద్ధతిని స్వస్తి, ఉద్యోగుల నియామకం పూర్తి బాధ్యతను పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కే అప్పజెప్పడం వంటి ప్రధానాంశాలు ఆ విధాన ప్రకటనలో వున్నాయి.

ఆహార పదార్థాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడం, మద్య నిషేధ సమస్యలు రెండూ చాలా క్లిష్టమైనవి. ఈ రెండు సమస్యలపైన వామపక్షాలు ముస్లిం లీగ్‌ను సంతృప్తి పర్చడానికి కొంతవరకు మధ్యేమార్గానికి అంగీకరించాయి.

ఈ విధాన ప్రకటనను సంయుక్తంగా జారీచేసిన రాజకీయపార్టీలు ఇవి: కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ, సంయుక్త సోషలిస్టుపార్టీ, రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ ముస్లింలీగ్, కర్షక తొజిలాలి పార్టీ, కేరళ సోషలిస్టుపార్టీ.

కాంగ్రెసేతర ప్రభుత్వంలో తాము జేరబోవని, అయితే ఆ ప్రభుత్వాన్ని తాము బలపర్చగలమని రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ ప్రకటించింది. కాని, ఈ పార్టీ తన వైఖరినిమార్చుకొనికాంగ్రెసేతరప్రభుత్వంలో అవసరమొస్తే చేరగలదన్న ఆశాభావాన్ని ఇక్కడ రాజకీయ పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు.

గమనించదగిన విశేషం

ఈ ఏడు పక్షాల సమావేశంలో గమనార్హమైన ఒక విశేషం జరిగింది.

ఉభయ కమ్యూనిస్టుపార్టీలను ఏ పేరుతో పిలవాలన్న సమస్య చర్చనీయాంశమైంది.

భారత కమ్యూనిస్టు పార్టీని "రివిజనిస్టులు" గాను, "దాంగేయులు"గాను పిలుస్తామని, అలా పిలిచే హక్కు తమకు కలదని మార్క్సిస్టు కమ్యూనిస్టులు మొదట వాదించారు,

ఇదే వాదనను చేస్తూ శ్రీ నంబూద్రిపాద్ తమ పత్రిక "దేశాభిమాని"లో ఒక వ్యాసం ప్రకటించారు.

కాంగ్రెసు పత్రికలన్నీ శ్రీ నంబూద్రిపాద్ వ్యాసాన్ని ఆధారం చేసుకుని, "చూసుకోండి, ఈ సమస్యపై ఐక్య సంఘటన బద్దలైపోతుంది" అంటూ సంబరపడుతూ కథనాలు చెప్పారు.

ఏడు ప్రతిపక్షాల సమావేశంలో ఈ సమస్యపై తీవ్ర వాగ్యుద్ధం సాగింది. మార్క్సిస్టు కమ్యూనిస్టులు చివరకు విధిలేక వెనకడుగు వేయవలసివచ్చింది. కమ్యూనిస్టు పార్టీని "భారత కమ్యూనిస్టు పార్టీ"గా పిలవడానికి వారు అంగీకరించారు. మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీని, భారత కమ్యూనిస్టు పార్టీ "కమ్యూనిస్టు పార్టీ - (మార్క్సిస్టు)" అని పిలుస్తుంది.

నుంచి అక్టోబరు 1 వ తేదీ వరకు మశూచి నిర్మూలన జాతీయ వారోత్సవాలు జరుపబడుతున్నందుకు చాలా సంతోషంగావుంది.

ఇంతవరకు దేశ ప్రజలలో నూటికి 80 మందికిపైగా టీకాలు వేయడం జరిగిందని విన్నప్పుడు సంతృప్తి కలుగక మానదు. దీని ఫలితంగా మశూచి తగ్గింది. అయితే, ఈ వ్యాధిని పూర్తిగా అరికట్టడం జరగలేదు.

కొన్ని రాష్ట్రాలలో కొన్ని జిల్లాలలోనూ కొన్ని కొన్ని పట్టణాలలోనూ మశూచి సోకుతున్నట్లు తెలుస్తున్నది. అంటే, ఇంకా మిగిలినవారికి కూడా టీకాలువేయడానికి తీవ్రంగా కృషి చేయవలసి వుందన్నమాట. ఇందుకు, ప్రజారోగ్యశాఖ సిబ్బంది, సంఘ నాయకులు సహాయ సహకారాలు అవసరం. మనందరం పట్టుదలతో కృషిచేసినట్లయితే దేశంలో ఈ వ్యాధిని సమూలంగా నిర్మూలించగలమని గుర్తుంచుకోవాలి.

ఈ మహత్తర కృషిలో ప్రజలందరూ చురుగ్గా సహకరించాలనినేనుప్రజ్ఞప్తి చేస్తున్నాను. టీకాలు వేసుకోవడానికి ఇంతవరకు విముఖంగా వున్నవారుకూడా అందుకు సమ్మతించే పద్ధతిన ప్రజాభిప్రాయాన్ని సమీకరించడానికి ఇప్పుడు ఈ వారోత్సవాలు తోడ్పడతాయని ఆశిస్తున్నాను."

కాశ్మీరు నుండి శ్రీమతి లలితాశాస్త్రి నిన్న మధ్యాహ్నం న్యూఢిల్లీ చేరుకొన్నారు.

* *

భద్రాచలం తహసీల్ ఉద్యోగులు త్వరలో కోర్కెల దినోత్సవాన్ని జరుపుతారు.

సమ్మెలను నిషేధిస్తూ కేరళలో ఆర్డినెన్స్

అత్యవసర సర్వీసుల రక్షణ పేరుతో

తిరువనంతపురం, సెప్టెంబరు 24

అత్యవసర సర్వీసులని కొన్నింటిని పేర్కొంటూ. వాటిలో సమ్మెలను నిషేధిస్తూ, పోలీసులకు విశేషాధికారాలను కట్టబెడుతూ కేరళ గవర్నరు నేడు ఒక ఆర్డినెన్సు జారీచేశారు.

కేరళ అత్యవసర సర్వీసుల ఆర్డినెన్సు అన్న పేరుతో, కేరళ గవర్నరు నేడొక ఉత్తర్వు జారీ చేశారు.

ఈ ఆర్డినెన్స్‌లో తెలియచేయబడిన యే అత్యవసర సర్వీసులోనైనా సమ్మెను యిది నిషేధిస్తుంది. ప్రజాశ్రేయస్సుదృష్ట్యా అవసరమైతే దీనిని పొడిగిస్తారు.

ఈ ఆర్డినెన్స్ జారీ చేసే ముందుగానీ, లేక తర్వాతగానీ, పైఆర్డినెన్స్‌లో పేర్కొన్న సర్వీసులో, నియమింపబడ్డ వ్యక్తులు ప్రకటించిన, లేక ప్రారంభించిన సమ్మె న్యాయవిరుద్ధం అని యిందులో తెలియజేయబడింది. అత్యవసర సర్వీసులను యీ ఆర్డినెన్సులో నిర్వచించారు.

రాష్ట్ర ప్రభుత్వం, ప్రజా శ్రేయస్సు దృష్ట్యా అవసరమని తలిస్తే, ప్రత్యేక, లేక సాధారణ ఆర్డర్లద్వారా యే అత్యవసర, సర్వీసులో ఎలాంటి సమ్మెను నిషేధించడానికి ఈ ఆర్డినెన్సు రాష్ట్రప్రభుత్వానికి అధికారం యిచ్చింది.

సమ్మెకు పురికొల్పిన లేక జరుగుతున్న సమ్మెకు ఆర్థిక సహాయం చేస్తున్నారని తెలిసిన యే వ్యక్తికైనా, పెనాలిటీ విధించడానికి ఈ ఆర్డినెన్సు అధికారం కల్పించుతుంది. అలాంటి వారికి ఒక సంవత్సరం జైలుశిక్షగానీ, జరిమానాగానీ విధించవచ్చు. ఈ జరిమానా వెయ్యిరూపాయలకి, పెరగవచ్చు, లేదా జరిమానా, జైలుశిక్ష రెండూ వుండవచ్చు.

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ నిబంధనలను పాటించకుండా, ఏ పోలీసు అధికారి అయినా, యీ ఆర్డినెన్సు క్రింద నేరంచేశాడని యే వ్యక్తినా సహేతుకంగా అనుమానించబడితే వారంటు లేకుండా అరెస్టుచేయడానికి యీ ఆర్డినెన్సు అధికారం యిస్తుంది.

ఈ ఆర్డినెన్సు క్రిందకు వచ్చే అత్యవసర సర్వీసులు యివి:

పై ఆర్డినెన్సు క్రింద, అత్యవసర సర్వీసుగా, గెజెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే, యే సర్వీసు అయినా, 1943 లో విద్యుత్‌సరఫరా చట్టం క్రింద యేర్పాటు చేయబడిన కేరళరాష్ట్ర విద్యుత్ బోర్డుతో సహా, ఉత్పత్తి, సరఫరా లేక సంపేటి సర్వీసులు (వీటిని అత్యవసర సర్వీసులక్రింద ప్రభుత్వం గెజిట్ లో ప్రకటించవచ్చు) రాష్ట్ర శాసనసభ చట్టాలు చేసేందుకుగాను, అధికారమున్న యేసమస్యకు సంబంధించిన సర్వీసులైనా ఈ ఆర్డినెన్సుక్రిందకు వస్తాయి.

ఆరోగ్యశాఖల అభివృద్ధిపథకం

శ్రీ రాజబహదూర్ గౌడ్ విమర్శ

హైదరాబాద్, సెప్టెంబరు 24

రాజధాని నగరంలో ఆరోగ్యసౌకర్యాలను అభివృద్ధి చేయడానికి యేర్పాటు చేయబడిన సదస్సులో వైద్యశాఖాధికారి వెల్లడించిన బృహత్‌పథకంపై ఆంధ్రప్రదేశ్ వైద్య ఉద్యోగుల సంస్థ హైదరాబాదుశాఖ అధ్యక్షుడు శ్రీ రాజబహదూర్ గౌడ్ వ్యాఖ్యానిస్తూ యిది అభివృద్ధి పథకం కాదనీ, ప్రస్తుతం హాస్పిటళ్ళలో వున్న పడకల పరిస్థితిని పునర్వ్యవస్థీకరించడం, క్రమబద్ధం చేయడమేనని అన్నారు.

ఈ పథకం ప్రకారం అర్థికవనరులు వుంటే, 10, 15 సంవత్సరాలలోపల రాజధాని నగర ప్రజలకై నంద ఆరోగ